విశాఖపట్టణం
బుధవారం 22 జులై 2026

For a pure tomorrow..

జయ జయహే

epaper.jayajayahey.com సంపుటి: 9 సంచిక:175 వెల: రూ.5/- పేజీలు: 8

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool

# మాజీ స్పీకర్ తమ్మినేనికి ఎదురుదెబ్బ

### తనపై కేసు కొట్టివేయాలని పిటీషన్

### దర్యాప్తు ప్రాథమిక దశలోనే ఉందన్న హైకోర్టు

(అమరావతి - జయజయహే)



మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంకు హైకోర్టులో చుక్కెదురైంది. తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ తమ్మినేని దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. కేసు దర్యాప్తు ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని పేర్కొన్న న్యాయస్థానం.. ఈ దశలో జోక్యం చేసుకోవడం సరికాదని స్పష్టం చేసింది. అరెస్టు భయం ఉంటే ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకోవచ్చని సూచించింది. ఈ కేసుకు సంబంధించి కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను ..మిగతా 2లో



# యూఏఈ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్

### రూ. 100 కోట్లతో పెట్టుబడులు

### ఏడీబీ, యూఏఈ ఫుడ్ క్లస్టర్ మధ్య ఒప్పందం

### చిత్తూరు జిల్లా ఫ్లోర్ మాస్టర్స్ ప్లాంట్ ఏర్పాటు

### సీఎం చంద్రబాబు, యూఏసీ మంత్రి మధ్య ఎంఓయూ

(అమరావతి - జయజయహే)

ఈ ఏడాది జనవరిలో దావోస్ వేదికగా జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సు లో రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకున్న మరో కీలక ఒప్పందం ఆరు నెలల్లోనే సాకారమైంది. ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ మరియు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఫుడ్ క్లస్టర్ మధ్య చారిత్రాత్మక అవగాహనా ఒప్పందం కుదిరింది. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ సమక్షంలో ఈ సంతకాలు ..మిగతా 2లో

# 24 గంటల్లోగా పంచదార్ల క్షేత్రంను ఖాళీ చేయాలి

### యంత్రాలు, పరికరాలను తక్షణమే తరలించాలి

- లేకుంటే మైనింగ్ జరిగిన చోటే ధర్నాకు దిగుతాం
- శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ అల్టిమేటమ్
- పంచదార్లను నో మైనింగ్ జోన్ గా ప్రకటిస్తూ జీఓ విడుదల చేయాలి
- అప్పటి వరకు వైఎస్సార్ సీపీ పోరాటం ఆగబోదు
- సమగ్ర దర్యాప్తు చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
- వైఎస్సార్ సీపీ రీజనల్ కో ఆర్డినేటర్, మాజీ మంత్రి కురసాల కన్నబాబు ఆగ్రహం
- సీఎం రమేశ్ అంటే.. కరప్షన్ మ్యాన్ రమేశ్..!
- అనకాపల్లి ఎంపీగా గెలిపిస్తే సంపదను దోచుకోవాడినికి బ్లాంక్ చెక్ ఇచ్చినట్లు కాదు
- పంచదార్లను దోచేసి, అయోధ్యకు రైలు వేస్తే చేసిన పాపం పోయి పుణ్యం రాదు
- వైఎస్సార్ సీపీ రీజనల్ కో అర్డినేటర్ , మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ మండిపాటు



(అనకాపల్లి - జయజయహే)

అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గంలోని పంచదార్ల పుణ్యక్షేత్రంలో సాగుతున్న అక్రమ మైనింగ్ పరిసరాలను తక్షణమే ఖాళీ చేయాలని, 24 గంటల్లోగా యంత్రాలు, పరికరాలను తరలించాలని, ఈ మేరకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని శాసన మండలి విపక్ష నేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొత్స సత్యనారాయణ అల్టిమేటమ్ జారీ చేసారు. లేకుంటే ఇదే పంచదార్ల క్షేత్రంలో మళ్లీ తాము ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. అంతేగాక పవిత్ర పుణ్యక్షేత్రంలో అక్రమ మైనింగ్ సాగించిన బాధ్యలపై కేసులు నమోదు చేసి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. మైనింగ్ ను పూర్తిగా నిలిపివేసినట్లు, బాధ్యులపై తీసుకుంటున్న చర్యలను ప్రభుత్వం ప్రకటించే వరకు పంచదార్లలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా పోరాటం ఆగబోదని బొత్స సత్యనారాయణ స్పష్టం చేసారు. పంచదార్ల కొండల్లో జరుగుతున్న అక్రమ మైనింగ్ పై మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఛలో పంచదార్ల కార్యక్రమానికి పిలుపునిచ్చింది. వేలాది మంది ..మిగతా 2లో

# ప్రధాని మోడీ ఇల్లు ముట్టడి



### విద్యార్థులపై లాఠీచార్జికి కాంగ్రెస్ నిరసన

### భారీ బారికేడ్లతో అడ్డుకున్న భద్రతా దళాలు

### రోడ్డుపైనే బైఠాయించి నినాదాలు

### ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్

### రాహుల్ గాంధీని అదుపులోకి తీసుకున్న పోలీసులు

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

దేశ రాజధాని ఢిల్లీలో విద్యార్థుల నిరసనలపై పోలీసుల లాఠీఛార్జ్, నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారం జాతీయ స్థాయిలో తీవ్రరూపం దాల్చింది. మంగళవారం మధ్యాహ్నం కాంగ్రెస్ అగ్రనేతలు, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ వాద్రాల నేతృత్వంలో సీనియర్ నాయకులు లోక్ కల్యాణ్ మార్గ్‌లోని ప్రధాని నరేంద్ర మోదీ అధికారిక నివాసం వైపు హఠాత్తుగా కవాతు చేపట్టారు. ప్రధాని నివాసానికి చేరుకోవడానికి ముందే రక్షణ దళాలు భారీ బారికేడ్లతో అడ్డుకోవడంతో, రాహుల్ గాంధీతో పాటు వేలాది మంది కార్యకర్తలు, నాయకులు రోడ్డుపైనే బైఠాయించి తీవ్ర స్థాయిలో నిరసన వ్యక్తం చేశారు. విద్యార్థుల హక్కుల కోసం సాగుతున్న ఈ పోరాటంలో ప్రధాని మోదీ సమాధానం చెప్ప తీరాల్సిందేనని డిమాండ్ చేస్తూ ప్రధాన రహదారిపైనే నినాదాలతో హోరెత్తించారు. ధర్నా ప్రారంభమైన ..మిగతా 2లో

# నీట్ లీకేజీపై .... విద్యార్థులను రెచ్చగొట్టొద్దు

### నిందితులపై కఠిన చర్యలు తప్పవని మోడీ హెచ్చరిక

ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:



నీట్ లీకేజీ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారు. పేపర్ లీక ఘోర పాపమని, ఇలాంటివి మళ్లీ జరగకూడదని వ్యాఖ్యానించారు. బాధ్యులకు కఠిన శిక్ష విధించాలని, ఇలాంటి లీకలేను నివారించడం జాతీయ బాధ్యత అని పేర్కొన్నారు. 'మంగళ్ మిలన్' పేరిట మంగళవారం జరిగిన ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఈ మేరకు ప్రధాని మాట్లాడారు. ఆయన మాట్లాడిన అంశాలను కేంద్రమంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. పార్లమెంట్‌లో నిర్మాణాత్మక చర్చలు జరిగేలా విపక్షాలు సహకరించాలి. రాజకీయంగా విభేదాలు ఉండొచ్చు. కానీ దేశ భవిష్యత్తు, యువత సంక్షేమం కోసం కలిసి పనిచేయాల్సిన బాధ్యత ఎంపీలందరిపై ఉందని ప్రధాని సూచించారు.

# ఢిల్లీకి చంద్రబాబు

### భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవానికి ప్రధానిని ఆహ్వానించనున్న సీఎం

### హోంమంత్రితో పాటు కేంద్రమంత్రులను కలవనున్న ముఖ్యమంత్రి

(అమరావతి, జయజయహే)



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం ఢిల్లీ వెళ్లనున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు పలువురు కేంద్రమంత్రులను సీఎం చంద్రబాబు కలవనున్నారు. విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మితమైన అల్లూరి సీతారామరాజు విమానాశ్రయం ఆగస్టు 1వ తేదీన ప్రారంభం కానుంది. దీన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతులు మీదుగా ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రిని ఆహ్వానించనున్నారు. అనంతరం కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కూడా సీఎం చంద్రబాబు కలవనున్నారు. అదే విధంగా కేంద్రమంత్రులు పియూష్ గోయల్, మనోహర్ లాల్ ఖట్టర్, సీఆర్ పాటిల్‌ను కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు కలిసే అవకాశం ఉంది. సీఎం చంద్రబాబు బుధవారం ఉదయం 07.30 గంటలకు అమరావతి నుంచి బయలుదేరి 10.00 గంటలకు ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకుంటారు. ప్రధానమంత్రి, కేంద్రమంత్రులను కలిసిన అనంతరం రేపు ఢిల్లీలోనే ముఖ్యమంత్రి బస చేస్తారు. ఢిల్లీలో కార్యక్రమాలను ముగించుకుని గురువారం ఉదయం 10.20 గంటలకు రాష్ట్ర సచివాలయానికి చేరుకుంటారు.

# నేడే తల్లుల అకౌంట్లోకి రూ.13 వేలు

### తల్లికి వందనం స్కీమ్‌లో జమ

### 22 నుంచి 24 వరకు నిధుల విడుదల ప్రక్రియ

(అమరావతి - జయజయహే)

రాష్ట్రంలోని విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు గుడ్ న్యూస్ అందింది. జులై 22వ తేదీ నుంచి తల్లికి వందనం పథకం డబ్బులను లబ్దిదారుల అకౌంట్లో ప్రభుత్వం జమ చేయనుంది. ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా ప్రకటన జారీ చేసింది. దీంతో బుధవారం లక్షలాది మంది విద్యార్థుల తల్లుల అకౌంట్లలో రూ.13 వేలు జమ కానున్నాయి. ఈ పథకం కింద ప్రభుత్వం రూ.15 వేలు అందిస్తుండగా.. స్కూళ్ల నిర్వహణ కోసం రూ.2 వేలు ప్రభుత్వం తీసుకుంటుంది. మిగతా రూ.13 వేలను విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాల్లో నేరుగా జమ చేయనుంది. ఒకటి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు ఈ పథకం వర్తింపచేయనుండగా.. వారి తరపున తల్లుల ఖాతాల్లో నగదు జమ కానుంది. ఈ నెల 22 నుంచి ప్రారంభం కానున్న నిధుల విడుదల ప్రక్రియ.. 24వ తేదీ వరకు కొనసాగనుంది. 'తల్లికి వందనం' పేరుతో సైబర్ నేరగాళ్లు స్పామ్ లింకులు పంపి డబ్బులు కాజేస్తున్నారు. "మీ ఖాతాలో తల్లికి వందనం డబ్బులు పడాలంటే ఈ లింక్‌పై ..మిగతా 2లో





# పొగాకు రైతులకు ఊరట

### 40 నుంచి 28 శాతానికి జీఎస్టీ సవరణ చేయాలి

### కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ కు ఎంపీలు వినతి

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

పొగాకు రైతుల సమస్యలను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తీసుకువెళ్లింది మంత్రులు ఎంపీల బృందం.. ముడి పొగాకు పై ప్రస్తుతం అమలు లో ఉన్న 40 శాతం జీఎస్టీని 28 శాతానికి తగ్గించాలని వినతిపత్రం అందజేశారు.రాష్ట్రంలో పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి, రైతుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇది కేవలం ముడి పొగాకు కు సంబంధించిన అంశమని, తయారైన పొగాకు ఉత్పత్తులకు దీనికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. జీఎస్టీ పెంపు కారణంగా రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న ఎఫ్ సీ వీ ..మిగతా 2లో

# 24 గంటల్లోగా పంచదార్ల క్షేత్రంను ఖాళీ చేయాలి







మొదటి పేజీ తరువాయి...

భక్తులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పంచదార్లకు క్షేత్రానికి బైక్ ర్యాలీతో చేరుకున్నారు. దారిపొడవునా కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తండంతో ఆ ప్రాంతాలన్నీజనంతో కిక్కిరిసిపోయాయి. అనంతరం మాజీ మంత్రులు బొత్స సత్యనారాయణ, కురసాల కన్నబాబు, గుడివాడ అమర్, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఇతర నేతలు కే కే రాజు, బొడ్డేటి ప్రసాద్ కలసి పంచదార్లలో తవ్వకాలు జరిగిన ప్రదేశాలను పరిశీలించారు. కొండను పూర్తిగా తొలిచి వేసేలా సాగిన ప్రాంతాన్ని చూసి ఆవేదనకు గురయ్యారు. అలాగే ఉమా ధర్మలింగేశ్వర స్వామి ఆలయ క్షేత్రంలో బురద నీరు వస్తున్న పరిస్థితులను చూసారు. స్థానికంగా ఉన్న పలువురు భక్తులు వైసీపీ నేతలను కలసి మైనింగ్ తవ్వకాల వలన జరుగుతున్న నష్టాలను వివరించారు. అనంతరం మీడియా సమావేశంలో బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ, చంద్రబాబు ప్రభుత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అక్రమాలు, దౌర్జన్యాలు దేశ ప్రజలకు కూడా తెలియాలని. అవసరమైతే ఈ అంశాన్ని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దృష్టికి కూడా తీసుకెళ్తామని స్పష్టం చేసారు. ధర్మం పేరుతో మాట్లాడే ప్రభుత్వం, ధర్మాన్ని కాపాడాల్సిన సందర్భంలో ఎందుకు మౌనంగా ఉంటోందో, అక్రమార్కులకు ఎందుకు కొమ్ము కాస్తుందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. పంచదార్లలోని ఉమా ధర్మలింగేశ్వర స్వామి దేవాలయం నిర్వహణ విషయంలో అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధుల పేర్లు వినిపిస్తుంటే, వెంటనే సమగ్ర విచారణ జరిపించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై లేదా అని బొత్స ఆగ్రహం వ్యక్తం చేసారు. ధర్మాన్ని కాపాడాల్సిన ముఖ్యమంత్రి మౌనంగా ఉంటే ప్రజల్లో అనుమానాలు మరింత పెరుగుతాయని, రాజకీయ లాభనష్టాల కంటే ధర్మం ముఖ్యమనే అంశాన్ని వైఎస్సార్ సీపీ విశ్వసిస్తోందని స్పష్టం చేసారు. దేవాలయాల పవిత్రతను కాపాడటం ప్రతి ప్రభుత్వ బాధ్యతగా ఉన్నప్పటికీ, కూటమి ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తోందని ఆవేదన వ్యక్తం చేసారు. పంచదార్లలో అక్రమమైనింగ్ కు బాధ్యులు ఎవరైనా సరే చట్టం ముందు నిలబెట్టాలని బొత్స డిమాండ్ చేసారు. ఈ రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి అక్రమాన్ని ప్రజలు గమనిస్తున్నారని, ఎవరు ఏమి చేస్తున్నారో ప్రజలకు తెలుసునని, అధికారాన్ని అడ్డుపెట్టుకుని దేవాలయాలను, ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు ఎంతకాలం కొనసాగవని బొత్స హెచ్చరించారు. రాష్ట్రంలో చట్టబద్ధమైన పాలన లేనందునే వేలాది మంది భక్తులతో కలిసి పంచదార్లకు రావడానికి కారణమని వివరించారు. ప్రభుత్వానికి చేతనైతే అక్రమాలను అరికట్టాలి. చేతకాకపోతే ప్రజలకు వాస్తవాలు చెప్పి క్షమాపణలు కోరాలని హితవు పలికారు.

# యూఏఈ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్



మొదటి పేజీ తరువాయి...

జరిగాయి. ఈ ఒప్పందం ద్వారా ఏపీలో పండే మామిడి, అరటి, కోకో వంటి వివిధ రకాల ఉద్యాన పంటలకు అంతర్జాతీయ మార్కెట్లలో భారీ డిమాండ్ ఏర్పడనుంది. ఆహార శుద్ధి యూనిట్ల ఏర్పాటుతో పాటు విలువ జోడించిన ఉత్పత్తులను నేరుగా విదేశాలకు ఎగుమతి చేసేందుకు యూఏఈ సహకరిస్తుంది. ఒప్పందంలో భాగంగా యూఏఈకి చెందిన ప్రముఖ ఫ్లోర్ మాస్టర్స్ ఇంటర్నేషనల్ సంస్థ, చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరులో రూ.100 కోట్ల పెట్టుబడితో అధునాతన ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఇక్కడ తయారయ్యే ప్రపంచ శ్రేణి ఉ త్పత్తులు దాదాపు 25 దేశాలకు ఎగుమతి కానున్నాయి. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో పెట్టుబడుల వేగాన్ని మరింత పెంచేలా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని అమలు చేస్తున్నామని వెల్లడించారు. రూ.1 లక్ష కోట్ల అంచనాతో రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని, రిలయన్స్ భాగస్వామ్యంతో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దేశంలోనే లభిస్తున్న మొత్తం పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకి రావడం గర్వకారణమని, ఆగస్టు 1 నుండి అందుబాటులోకి రానున్న మరో అంతర్జాతీయ విమానాశ్రయం లాజిస్టిక్స్ రంగానికి మరింత బలాన్నిస్తుందని సీఎం స్పష్టం చేశారు.

# ప్రధాని మోడీ ఇల్లు ముట్టడి





మొదటి పేజీ తరువాయి...

తరవాత రాహుల్ తో ప్రధానమంత్రి కార్యాలయ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్, కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్‌తో కలసి నేరుగా ధర్నా స్థలికి చేరుకుని రాహుల్ గాంధీతో ముఖాముఖి చర్చలు జరిపారు. ప్రజా రాకపోకలకు ఇబ్బంది కలగకుండా, పార్లమెంట్‌లో చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నందున ధర్నాను విరమించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. అయితే, రాహుల్ గాంధీ కేంద్రం ముందుకు 5 స్పష్టమైన షరతులు ఉంచారు నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసుల దౌర్జన్యాలపై తక్షణమే సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి. పరీక్షల అక్రమాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, హోంమంత్రి అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలి. బాధిత విద్యార్థులందరికీ నష్టపరిహారంతో పాటు ఉచితంగా, పారదర్శకంగా మళ్లీ నీట్ పరీక్షలు నిర్వహించాలి. పార్లమెంట్‌లో ప్రధాని సమక్షంలో ప్రత్యేక విభాగం కింద నీట్ కుంభకోణంపై పూర్తిస్థాయి చర్చ జరగాలి. భవిష్యత్తులో లీకేజీలు జరగకుండా కఠినమైన జాతీయ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ఉంచిన ఈ డిమాండ్లపై కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ స్పందిస్తూ, పార్లమెంట్‌లో నీట్ అంశంపై విస్తృత చర్చకు ప్రభుత్వం సంపూర్ణ సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. అయితే, విద్యాశాఖ మంత్రి , హోంమంత్రి రాజీనామాల విషయంలో మాత్రం ప్రభుత్వం సానుకూలంగా స్పందించలేదు. మొదట రాహుల్ గాంధీ కేవలం పార్లమెంట్ చర్చ మాత్రమే కోరి, ఆ తర్వాత మంత్రుల రాజీనామా డిమాండ్‌ను తెరపైకి తెచ్చి నిరసన విరమించకుండా మాట మార్చారని మంత్రి జితేంద్ర సింగ్ విమర్శించారు. ప్రభుత్వం రాతపూర్వకంగా ఖచ్చితమైన హామీలు ఇస్తే తప్ప వెనక్కి తగ్గేది లేదని రాహుల్ గాంధీ తెగేసి చెప్పడంతో ఈ చర్చలు పూర్తిగా విఫలమయ్యాయి.

చర్చలు విఫలమవ్వడంతో రాహుల్ గాంధీ , కాంగ్రెస్ అగ్రనాయకత్వం తమ ధర్నాను సుదీర్ఘంగా కొనసాగించారు. మధ్యాహ్నం నుంచి దాదాపు మూడున్నర గంటల పాటు లోక్ కల్యాణ్ మార్గ్ పరిసర ప్రాంతాలు కాంగ్రెస్ నినాదాలతో దద్దరిల్లాయి. రోడ్డుపైనే కూర్చున్న రాహుల్ గాంధీ సోషల్ మీడియా వేదికగా దేశభక్తులైన పౌరులంతా ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులపై దాడి అంటే ప్రతి భారతీయ కుటుంబంపై జరిగిన దాడి వంటిదే.. ఈసారి మోదీ ప్రభుత్వం తప్పించుకోలేదు అని తీవ్రంగా హెచ్చరించారు. నిరసన సమయం పెరుగుతుండటం, వర్షాకాల పార్లమెంట్ సమావేశాల వేళ భద్రతా ముప్పు ఏర్పడే అవకాశం ఉండటంతో ఢిల్లీ పోలీసులు యాక్షన్ ప్లాన్ అమల్లోకి తెచ్చారు. చివరకు, సుమారు మూడున్నర గంటల ఉద్రిక్త సమయం తర్వాత, భద్రతా బలగాలు రంగంలోకి దిగాయి. రోడ్డుపై ధర్నా చేస్తున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, కేసీ వేణుగోపాల్, పవన్ ఖేడా, చరణ్‌జిత్ సింగ్ చన్నీ, కన్హయ్య కుమార్ సహా పదుల సంఖ్యలో ఎంపీలు , సీనియర్ నేతలను ఢిల్లీ పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. వారిని ప్రత్యేక పోలీస్ వ్యాన్లలో సమీప స్టేషన్లకు తరలించారు. అరెస్టవుతున్న సమయంలోనూ కాంగ్రెస్ నేతలు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూనే ఉన్నారు. రాహుల్ గాంధీ అరెస్టుతో ప్రధాని నివాస ముట్టడి తాత్కాలికంగా ముగిసినప్పటికీ, ఈ వ్యవహారం రాబోయే రోజుల్లో పార్లమెంట్‌తో పాటు దేశవ్యాప్తంగా మరింత ఉధృతం కానుందని స్పష్టమవుతోంది.



# నేడే తల్లుల అకౌంట్లోకి రూ.13 వేలు

మొదటి పేజీ తరువాయి...

క్లిక్ చేయండి " లేదా " వెంటనే ఈ యాప్ ఇన్‌స్టాల్ చేసుకోండి" అంటూ నకిలీ లింకులు పంపుతున్నారు. ఈ లింకులపై క్లిక్ చేస్తే మీ ఫోన్‌లోకి సైబర్ నేరగాళ్లు చొరబడే అవకాశముంది. మొబైల్ ఫోన్లకు వచ్చే ఫేక్ మెసేజ్‌లను నమ్మి మోసపోవద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. నకిలీ లింకులను క్లిక్ చేస్తే అకౌంట్లలో ఉన్న సొమ్ము మొత్తం సైబర్ దొంగల పాలయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. మీ బ్యాంక్ అకౌంట్ నెంబర్, ఏటీఎం పిన్, ఆధార్ నంబర్, ఓటీపీ ల వివరాలను ఎవరికీ షేర్ చేయవద్దని స్పష్టం చేశారు. నకిలీ లింకులు నమ్మవద్దని, గుర్తుతెలియని వ్యక్తులు పంపే లింకులపైనా క్లిక్ చేయకూడదని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం అలాంటి మెస్సేజ్‌లు పంపదని, దీంతో అలాంటి లింకులు కనిపిస్తే వాటి జోలికి వెళ్లవద్దని హెచ్చరించింది. తల్లికి వందన పథకంకు సంబంధించి ఏమైనా అనుమానాలు ఉంటే మీ గ్రామ/వార్డు సచివాలయాన్ని లేదా స్కూల్ ప్రధానోపాధ్యాయులను కలిసి నివృత్తి చేసుకోవాలని సూచించింది. లబ్ధిదారులు ఎవరూ దళారులను నమ్మవద్దని, ప్రభుత్వ అధికారిక ప్రక్రియ ద్వారానే పారదర్శకంగా నగదు బదిలీ జరుగుతుందని అధికారులు స్పష్టం చేశారు




# మాజీ స్పీకర్ తమ్మినేనికి ఎదురుదెబ్బ

మొదటి పేజీ తరువాయి...

హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను జులై 29కి వాయిదా వేసింది. నకిలీ పత్రాలను ఉపయోగించి సుమారు రూ.4 కోట్ల విలువైన భూమిని తన కుమారుడి పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకున్నారనే ఆరోపణలతో తమ్మినేనిపై కేసు నమోదైంది. ఈ వ్యవహారంపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. దర్యాప్తు కొనసాగుతున్న సమయంలో కేసును రద్దు చేయాలని కోరుతూ తమ్మినేని హైకోర్టును ఆశ్రయించారు. అయితే కేసు ప్రాథమిక దశలో ఉన్నందున క్వాష్ చేయడానికి నిరాకరించిన హైకోర్టు.. చట్టపరమైన మార్గాలను అనుసరించాలని సూచించింది.



# పొగాకు రైతులకు ఊరట

మొదటి పేజీ తరువాయి...

పొగాకు విలువపై తీవ్ర ప్రభావం పడుతున్న నేపథ్యంలో, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని జీఎస్టీని 40 శాతం నుంచి 28 శాతానికి తగ్గించాలని కోరారు. ఈ నిర్ణయం ద్వారా పొగాకు రైతులు, డీలర్లు, ఎగుమతిదారులకు ఉపశమనం లభించడంతో పాటు అంతర్జాతీయ మార్కెట్లో భారత పొగాకు ఎగుమతుల పోటీతత్వం మరింత మెరుగుపడుతుందని తెలిపారు. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, త్వరితగతిన తగిన నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు, ఎంపీలు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. ఈ కీలక సమావేశంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస రాజు, ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, పార్లమెంట్ సభ్యులు దగ్గుబాటి పురంధేశ్వరి, లావు శ్రీకృష్ణదేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, బస్తీపాటి నాగరాజు, బీద మస్తాన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఫిల్మ్ నగర్ భూ కేటాయింపుపై ప్రభుత్వ సానుకూలత: గంటా

విశాఖపట్నం, జులై 21(:జయ జయహే)

ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ నిర్మాణం కోసం భూమి కేటాయించడానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. తిమ్మాపురంలోని కల్చరల్ సెంటర్ కార్యవర్గంతో సోమవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014-19 లో తిమ్మాపురంలో ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ కోసం 5 ఎకరాల స్థలాన్ని కేటాయించి, శంకుస్థాపన కూడా చేయడం జరిగిందని గుర్తు చేశారు. అయితే జీఓ లో లీజు గడువు పేర్కొనని కారణంగా సాంకేతిక సమస్య తలెత్తిందన్నారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వాన్ని కార్యవర్గం ఎన్నిసార్లు కోరినా పట్టించుకోలేదని చెప్పారు. ఇటీవల మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారని, గడువు




పేర్కొంటూ తొందర్లోనే జీఓ జారీ చేయడానికి హామీ ఇచ్చారన్నారు. భూమి కేటాయింపు కోసం కృషి చేస్తున్న గంటాకు కార్యవర్గం కృతజ్ఞతలు తెలియజేసింది. అధ్యక్షుడు ఆర్.వి. చంద్రమౌళి ప్రసాద్, కోశాధికారి కె.బాలాజీ శివప్రసాద్, సంయుక్త కార్యదర్శి ఎన్.ఆర్.కె. రెడ్డి, జాస్తి శ్రీకాంత్, అశోక్ కుమార్, హరివర్మ, ఎ.ఎల్.ఎన్. రాజు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ ప్రకాష్ అండర్-14 బాలికల వాలీబాల్ పోటీలలో జాతీయ స్థాయి అర్హత

పాయకరావుపేట (జయ జయహే)

శ్రీప్రకాష్ (సీబీఎస్ఈ) అండర్-14 బాలికల వాలీబాల్ జట్టు అనూహ్య ప్రతిభ కనబరిచి, జూలై 16 నుండి 18 వరకు అనంతపురంలో నిర్వహించిన సీబీఎస్ఈ క్లస్టర్ వాలీబాల్ పోటీలలో ప్రథమ స్థానం సాధించి ఛాంపియన్‌గా అవతరించి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించింది. పోటీలో జట్టు సభ్యులు అత్యుత్తమ సమన్వయం, క్రమశిక్షణ, పోరాట పటిమను ప్రదర్శిస్తూ ప్రత్యర్థి జట్లపై విజయాలు సాధించి ఛాంపియన్ ట్రోఫీని కైవసం చేసుకోవడం ద్వారా విద్యాసంస్థకు విశేష కీర్తిని తీసుకువచ్చారుజట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన కోచ్‌లు దుర్గాప్రసాద్, విజయ్ లను ప్రత్యేకంగా అభినందిస్తూ, వారి శిక్షణ మార్గదర్శకత్వం, అంకితభావం విద్యార్థుల విజయానికి బలమైన పునాది అని కొనియాడారువిద్య, క్రీడలతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి శ్రీ ప్రకాష్ ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇస్తోందని, ఈ విజయం ఆ దిశగా మరో మైలురాయిగా నిలిచిందని యాజమాన్యం పేర్కొందిఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత సిహెచ్. వి. కె. నరసింహారావు, జాయింట్ సెక్రటరీ సిహెచ్. విజయ్ ప్రకాష్ , సీనియర్ ప్రిన్సిపాల్ ఎం. వి. వి. ఎస్. మూర్తి, ప్రిన్సిపాల్ రవి కుమ్మమూరు జట్టు సభ్యులను అభినందించారు

## మురుగునీటికి శాశ్వత పరిష్కారం దిశగా మంత్రి కందుల దుర్గేష్ చర్యలు

నిడదవోలు జయ జయహే ప్రతినిధి:



నిడదవోలు పట్టణంలో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ చర్యలు వేగవంతం చేశారు. మంగళవారం ఆయన పట్టణంలోని బస్ స్టాండ్ రోడ్డు, ఉజ్జయిని వారి వీధి, 11వ వార్డులో పర్యటించి, అక్కడ కొనసాగుతున్న డ్రైనేజీ పనులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని సూచించారు. మురుగునీటి సమస్యకు తాత్కాలిక పరిష్కారం కాకుండా శాశ్వత పరిష్కారం చూపే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మరో రెండు రోజుల్లో తిరిగి ఇదే ప్రాంతాన్ని సందర్శించి పనుల పురోగతిని పరిశీలిస్తానని, అప్పటికి పనులు పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు.




## మహిళలపై దాడులు ఆపాలి!"

రాజమహేంద్రవరం: జయ జయహే :జూలై 21

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో మహిళపై జరిగిన దాడి ఘటనను ఖండిస్తూ తూర్పుగోదావరి జిల్లా వైఎస్సార్సీపీ మహిళా విభాగం ఆధ్వర్యంలో మంగళవారం రాజమహేంద్రవరంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. కోటిపల్లి బస్టాండ్ నుంచి డీలక్స్ సెంటర్ వరకు జరిగిన ఈ ర్యాలీలో మాజీ హోం మంత్రి తానేటి వనిత, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, మాజీ ఏపీ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్‌పర్సన్, మాజీ రుడా చైర్‌పర్సన్, రాష్ట్ర పార్లమెంట్ కార్యదర్శి, ఆచంట నియోజకవర్గ పరిశీలకురాలు మేడపాటి షర్మిళ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు రాష్ట్రంలో మహిళల భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు మార్త లక్ష్మి, మహిళా నాయకులు పోలు విజయలక్ష్మి, మాజీ కార్పొరేటర్ చోడిశెట్టి సత్యవేణి, మాజీ చైర్‌పర్సన్ సంకిస భవాని, ఆచంట అనసూయ, సత్య, కృష్ణవేణి, సరిత, దేవి, సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, డివిజన్, మండల స్థాయి మహిళా నాయకులు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్సిపి శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.



## 19 టెస్టులు.. సురక్షిత జలాలు!"

రాజమహేంద్రవరం: జయ జయహే

జూలై 21:నగర ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన తాగునీటిని అందించడంలో ఎలాంటి రాజీ ఉండదని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు. మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నీటి రంగు ఎర్రగా మారిన నేపథ్యంలో ఆయన హెడ్ వాటర్ వర్క్స్‌ను పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హెడ్ వాటర్ వర్క్స్‌లో ప్రతిరోజూ 19 రకాల భౌతిక, రసాయన నాణ్యత పరీక్షలు నిర్వహించిన అనంతరమే తాగునీటిని ప్రజలకు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి నెల నీటి నమూనాలను విశాఖపట్నంలోని రీజినల్ పబ్లిక్ హెల్త్ ల్యాబొరేటరీకి, ప్రతి మూడు నెలలకు చెన్నైలోని మెటెక్స్ ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు పంపించి 52 రకాల అధునాతన పరీక్షలు చేయిస్తున్నట్లు వెల్లడించారు. గత రెండేళ్లలో పాత పైప్‌లైన్లను దశలవారీగా మార్చడంతో లీకేజీలు, నీటి కలుషితం గణనీయంగా తగ్గాయని పేర్కొన్నారు. అమృత్--2.0 పథకం కింద 20 ఎంఎల్‌డీ సామర్థ్యంతో కొత్త నీటి వనరుల అభివృద్ధి, కొత్త ఈఎస్ఆర్‌లు, పైప్‌లైన్లు, పంపింగ్ వ్యవస్థల ఆధునీకరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ పనులు పూర్తయితే క్వారీ ప్రాంతంతో పాటు నగరంలోని అనేక ప్రాంతాలకు శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారమవుతుందని చెప్పారు. హెడ్ వాటర్ వర్క్స్ ఆధునీకరణకు రూ.3.30 కోట్లతో పనులు చేపట్టామని, విద్యుత్ అంతరాయం వచ్చినా నీటి సరఫరా నిలిచిపోకుండా దవళేశ్వరం, కోటిలింగాల ప్రాంతాల్లో జనరేటర్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. వర్షాకాలంలో పైప్‌లైన్ లీకేజీలు కనిపిస్తే వెంటనే ప్రజాప్రతినిధులు లేదా అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. ఈ పరిశీలనలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మున్సిపల్ అధికారులు, వాటర్ వర్క్స్ ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా రాంజీ..

రాజమహేంద్రవరం: జయ జయహే జూలై 21



కడియంఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడమే నిజమైన మానవత్వమని, సమాజంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా నిరుపేదలకు అండగా నిలవాలని కడియం మండలం కడియపులంక మాజీ సర్పంచ్ పాఠంశెట్టి వెంకట రామారావు (రాంజీ) అన్నారు. కడియపులంకకు చెందిన నక్క అనంతలక్ష్మి భర్త మృతి చెందడంతో ఆమె తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తన అనుచరుల ద్వారా తెలుసుకున్న రాంజీ వెంటనే స్పందించి, తన క్యాంపు కార్యాలయంలో రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాంజీ మాట్లాడుతూ, "కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు నా వంతు సహాయం ఎప్పటికీ కొనసాగుతుంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తాను" అని తెలిపారు. అలాగే అన్ని అర్హతలు ఉన్న అనంతలక్ష్మికి ప్రభుత్వ వితంతు పింఛన్ మంజూరయ్యేలా అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. తన కష్టాన్ని గుర్తించి వెంటనే ఆర్థిక సహాయం అందించిన రాంజీకి అనంతలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేదల కష్టాల్లో అండగా నిలవడం రాంజీ సేవా దృక్పథానికి నిదర్శనమని గ్రామస్థులు, ఆయన అనుచరులు కొనియాడారు.

## పుష్కరిని అభివృద్ధికి లక్ష విరాళం

చోడవరం జూలై 21 జయ జయహే




చోడవరం స్వయంభూ శ్రీ గౌరీశ్వర స్వామి సన్నిధిలో జరుగుతున్న ఆలయ పుష్కరిణి అభివృద్ధి నిమిత్తం చోడవరంకి చెందిన చేకూరి వరహాలురాజు లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ మొత్తాన్ని మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్ రాజు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా దాతను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు కొడమంచిలి చలపతి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## దస్తావేజు లేఖర్లకి అన్యాయం జరగనివ్వం

### ఐజీ అంబేద్కర్

### లోక్ సత్తా వినతి పై స్పందించిన రిజిస్ట్రేషన్ శాఖ ఐజీ

కుంచనపల్లి (జయ జయహే)

రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ మరియూ స్టాంపుల శాఖలో పీపీపీ విధానం అమలుకు విడుదల చేసిన జీఓ నెంబర్ 396 తో తీవ్ర గందరగోళం చోటు చేసుకుందని వెంటనే ప్రభుత్వం 396 జిఓ ని రద్దు చెయ్యాలని ఏపీ లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి తెలిపారు మంగళవారం కుంచనపల్లి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర స్టాంప్స్ మరియూ రిజిస్ట్రేషన్ శాఖ ఐజీ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ని కలిసి వినతిపత్రం అందచేశారు అనంతరం విలేకరులతో భీశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా దస్తావేజు లేఖరులు రిజిస్ట్రేషన్ మరియూ స్టాంపుల శాఖలో పీపీపీ విధానాన్ని వ్యతిరేస్తూ ఈనెల 20 నుండి 31 వరకూ తమ సేవలు నిలిపేసి తమ నిరసన తెలుపుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం మొదటి దశగా 26 జిల్లాల్లో పీపీపీ విధానాన్ని కొనసాగించి రెండో దశలో 294 సబ్ రిజిస్టార్ కార్యాలయాల్లో కొనసాగిస్తారనే ఆందోళన తో రాష్ట్ర వ్యాప్త దస్తావేజు లేఖరులు ఉన్నారని ఐజీ అంబేద్కర్ దృష్టికి తీసుకు వచ్చామని దానికి అయన స్పందిస్తూ రాష్ట్రంలో కేవలం 6 చోట్ల మాత్రమే ప్రయోగత్మకంగా సేవా కేంద్రాలు ఏర్పాటు చేస్తామని రాష్ట్రంలో ఏ ఒక్క దస్తావేజు లేఖరి కి అన్యాయం జరగ నివ్వమని, ప్రజలు ఎవరి సేవలు కోరుకుంటే వారే సర్వీసు అందిస్తారని ఎవ్వరినీ ఇబ్బంది పెట్టాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే స్పష్టం చేసారని అనవసర ఆందోళన తో ప్రజలను కన్ఫ్యూజన్ చెయ్యవద్దని దస్తావేజు లేఖరుల రాష్ట్ర నాయకులకు చెప్పామని అంబేద్కర్ తెలిపారని ఆయన అన్నారు ప్రజలు ఇబ్బంది పడకుండా పరిపాలనా సౌలభ్యం కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే లోక్ సత్తా సంపూర్ణ మద్దతు ఇస్తుందని భీశెట్టి అన్నారు.




## కాకరపర్రు విద్యార్థులకు ఏఎస్ఐ గంగాధర్ సూచనలు...

నిడదవోలు జయ జయహే ప్రతినిధి:

తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు, కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్ సారథ్యంలో, నిడదవోలు సీఐ తిలక్ పర్యవేక్షణలో కొవ్వూరు జోన్ నిడదవోలు సర్కిల్ శక్తి టీమ్ ఆధ్వర్యంలో పెరవలి మండలం కాకరపర్రు జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. శక్తి టీమ్ ఏఎస్ఐ గంగాధరరావు, హెచ్‌సీ వెంకటేశ్వర్లు, డబ్ల్యూపీసీ శాంతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 120 మంది విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. హెచ్‌ఎం సి.జె. ప్రభువర్మ, ఉపాధ్యాయురాలు శిరీషాదేవి, స్కూల్ చైర్మన్ దుర్గ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శక్తి యాప్ ఉపయోగాలు, పోలీస్ ఎమర్జెన్సీ హెల్ప్‌లైన్ 112, పోక్సో చట్టం, గుడ్ టచ్--బ్యాడ్ టచ్, బాల్యవివాహాల నిరోధం, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, మహిళలు--చిన్నారుల రక్షణకు ఉన్న చట్టాలు, ఓటీపీని ఇతరులతో పంచుకోకూడదనే అంశాలపై కూడా శక్తి టీమ్ సభ్యులు వివరించారు. విద్యార్థులు ఎటువంటి సమస్య ఎదురైనా భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులను సంప్రదించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 112కు ఫోన్ చేయాలని శక్తి టీమ్ సభ్యులు తెలిపారు.



## మధురవాడ కార్‌షెడ్ కూడలిలో ట్రాఫిక్ మళ్లింపులు

### నేటి నుండి వన్-వే అమల్లోకి

మధురవాడ,జయ జయహే :

మధురవాడలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యల నివారణకు ట్రాఫిక్ పోలీసులు ప్రయోగాత్మకంగా నూతన మళ్లింపులను అమల్లోకి తెచ్చారు. నార్త్ సబ్ డివిజన్ ట్రాఫిక్ సీఐ సిహెచ్.ఉమాకాంత్ ఆధ్వర్యంలో కార్‌షెడ్ కూడలిని వన్-వేగా మార్చి, జాతీయ రహదారి మధ్యలో బారికేడ్లను ఏర్పాటు చేశారు. పీఎంపాలెం నుండి ఎండాడ/వుడా కాలనీ వైపు..పీఎంపాలెం నుండి వచ్చే వాహనాలు ట్రాఫిక్ పిఎస్ సర్వీస్ రోడ్డు మీదుగా వెళ్తూ,క్రికెట్ స్టేడియం కూడలి వద్ద రోడ్డు దాటాలి. సిటీ నుండి వుడా కాలనీ వైపు... నగరం వైపు నుండి వచ్చే వాహనాలు క్రికెట్ స్టేడియం వద్దే సర్వీస్ రోడ్డులోకి ప్రవేశించాలి. మధురవాడ నుండి పీఎంపాలెం వైపు.. మధురవాడ నుండి నేషనల్ హైవే లేదా సర్వీస్ రోడ్డు ద్వారా వెళ్లే వాహనాలు క్రికెట్ స్టేడియం వద్ద రోడ్డు క్రాస్ చేసి,ట్రాఫిక్ పిఎస్ సర్వీస్ రోడ్డు ద్వారా పీఎంపాలెం వెళ్లాల్సి ఉంటుంది. సంబంధిత పరిశీలించిన ఏడీసీపీ అన్నపు నరసింహమూర్తి, ఏసీపీ ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ...ఈ వన్-వే విధానాన్ని వారం రోజుల పాటు పర్యవేక్షించి, వాహనదారుల సౌకర్యార్థం తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఎండాడ నుండి మధురవాడ వైపు వచ్చే వాహనాలు ఉడా రోడ్డుకు వెళ్లేలా లా కాలేజ్ వద్ద డివైడర్ ఓపెన్ చేయడం, నగరం నుండి పీఎం పాలెం వైపు వెళ్లే వాహనాలు ట్రాఫిక్ స్టేషన్ పక్కనుండి మాలతాంబస్కూల్ మీదుగా విజేత రోడ్డు వైపు మళ్లించడం వంటి మార్పులు సూచించారు. ఈపర్యవేక్షణ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సైలు ఎ.మన్మధరావు,విజయ్ కుమార్,పాపారావు, తిరుపతిరావు,సతీష్ ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.




## పంటల భీమా, పీఎం ఎఫ్బి వై పథకాలు సద్వినియోగించుకోండి

**మాడుగుల జూలై 21 జయ జయహే**

మాడుగుల మండలం పోతనపూడి అగ్రహారం, గోటివాడ అగ్రహారం గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి అనసూయపంటల భీమా గురించి వివరించారు. అలాగే పి ఎం ఎఫ్ బి వై పథకం లో వరి పంటకు రైతులు 2% ప్రీమియం ఎకరాకు 84 రూపయాలు మాత్రం చెల్లించి భీమా పొందడం వలన ప్రకృతి వైపరీత్యాల వలన పంట నష్టం జరిగినపుడు భీమా అనేది అండగా ఉంటాదన్నారు రైతులు పి ఎం ఎఫ్ బి వై పోర్టల్ లో స్వయంగా నమోదు చేసుకోవచ్చన్నారు. లేదా కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా చేసుకోవచ్చన్నారు. లోన్ తీసుకున్న రైతులు సంబంధిత బ్యాంకు ద్వారా ఈ పథకాన్ని పొందవచ్చన్నారు. ఆగస్టు 15న లోగా లబ్ధిదారులు ఈ పథకంలో తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. అలాగే పోతన పూడి అగ్రహారం లో 24.03 ఎం టి ఎస్ యూరియా 12.5 మెట్రిక్ టన్నుల డిఏపి గోటివాడ అగ్రహారం లో 24.03 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో వున్నదని అవసరమైన రైతులు వినియోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో రైతు ప్రతినిధులు ఎం కొండలరావు,మజ్జి తాతబ్బాయి, మళ్ళా గంగు నాయుడు ,కే చల్లం నాయుడు గ్రామ వ్యవసాయ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ఏబీవీపీ నూతన కార్యవర్గం ఎన్నిక

**విశాఖపట్నం (జయ జయహే)**

విశాఖ ద్వారకా నగర్ లోని బివికే కళాశాలలో మంగళవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నూతన నగర కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్టు ఏబీవీపీ విశాఖ విభాగ్ కన్వీనర్ నితిన్ తెలియజేశారు. ఏబీవీపీ విశాఖ నగర కార్యదర్శిగా నైదాన ధనుష్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ధనుష్ మాట్లాడుతూ నగరంలోని విద్యార్థి సమస్యలపై పోరాడుతూ విద్యార్థులకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు. ఏబీవీపీ ఆశయ సాధనకై కృషి చేస్తానన్నారు. నగర ఉపాధ్యక్షులుగా మౌనిక, ప్రభాస్, ప్రథమ్, సంయుక్త కార్యదర్శులుగా లక్ష్యత్, చరణ్, సాత్విక , వివస్వంత్ లతో పాటు 40 మందితో పూర్తి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘటన కార్యదర్శి చందు, జాతీయ కార్యవర్గ సభ్యులు కిరణ్, జిల్లా కన్వీనర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నలుగురు ఏమనుకుంటారో...

## జీవితం నీది... నిర్ణయం ఎవరిది ?

ఇతరుల అభిప్రాయాల బంధనంలో చిక్కుకుంటున్న నేటి సమాజం

స్వేచ్ఛగా ఆలోచించే ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని కోల్పోతున్న మనిషిలి

మనిషి కలలను చంపేది ఎప్పుడూ వైఫల్యాలు మాత్రమే కాదు... "నలుగురు ఏమనుకుంటారో?" అనే భయం కూడా.

జీవితాలను వెనక్కి లాగేది పరిస్థితులు మాత్రమే కాదు... ఇతరుల అభిప్రాయాలకు మనం ఇచ్చే అతి ప్రాధాన్యత కూడా.

మనిషికి కనిపించే సంకెళ్ల నుంచి బయటపడటం సులభమే. కానీ కనిపించని సంకెళ్లను తెంచుకోవడం అంత తేలిక కాదు. నేటి సమాజంలో లక్షలాది మంది అలాంటి అదృశ్య బంధాల్లోనే జీవిస్తున్నారు. ఆ సంకెళ్లకు ఒక్కటే పేరు... "నలుగురు ఏమనుకుంటారో!"



ఇది కేవలం ఒక సందేహం కాదు. మనిషి ఆత్మవిశ్వాసాన్ని నిశ్శబ్దంగా కరిగించే మానసిక ఒత్తిడి. స్వతంత్ర ఆలోచనను బంధించే సామాజిక మనస్తత్వం. వ్యక్తిత్వాన్ని హననం చేసే కనిపించని గోడ.

మనసు ఒక దారి చూపుతుంటే, సమాజం ఏమంటుందోననే భయం మరో దారికి నడిపిస్తోంది. ఫలితంగా ఎన్నో కలలు పుట్టకముందే చనిపోతున్నాయి. ఇష్టమైన చదువు, నచ్చిన వృత్తి, స్వతంత్ర నిర్ణయం... ఇవన్నీ "నలుగురు ఏమంటారు?" అనే ఒక్క ప్రశ్న ముందు తలవంచుతున్నాయి.

విచిత్రం ఏమిటంటే... మన జీవితాలను ప్రభావితం చేస్తున్న ఆ "నలుగురు" ఎవరో కూడా చాలా సందర్భాల్లో మనకు తెలియదు. కానీ వారి ఊహాత్మక అభిప్రాయాల కోసం మన ఆనందాన్ని, మన ఆశయాలను, మన వ్యక్తిత్వాన్ని త్యాగం చేస్తున్నాం. ఇదే నేటి సమాజంలో వేగంగా విస్తరిస్తున్న అత్యంత ప్రమాదకరమైన మానసిక బంధం.

ఇతరుల అభిప్రాయాలకు బానిసవుతున్నామా?

ఒకప్పుడు సమాజం మనిషికి విలువలు నేర్పేది. నేడు చాలాసార్లు అదే సమాజం అతని జీవితాన్ని తీర్పు చెబుతోంది.

చదువు ఏది చదవాలి, ఉద్యోగం ఏది చేయాలి, ఎవరిని పెళ్లి చేసుకోవాలి, ఏ బట్టలు వేసుకోవాలి, సోషల్ మీడియాలో ఎలా కనిపించాలి... ఇలా ప్రతి నిర్ణయం ముందు ఒకే ప్రశ్న నిలుస్తోంది. ఇది చేస్తే నలుగురు ఏమంటారు?"లి

ఇతరుల అభిప్రాయాలను గౌరవించడం నాగరికత. కానీ వాటికి బానిస కావడం వ్యక్తిత్వానికి ప్రమాదం. ఎందుకంటే మన నిర్ణయాలను చర్చించేది సమాజం. కానీ వాటి ఫలితాలను అనుభవించేది మాత్రం మనమే.

ఫలితంగా ఆత్మవిశ్వాసం తగ్గుతోంది. స్వతంత్ర ఆలోచన బలహీనపడుతోంది. కొత్త ఆలోచనలు పుట్టకముందే చనిపోతున్నాయి.

'జనం ఏమంటారు?' అనే ఆందోళన

ఇష్టమైన కోర్సును వదిలి "గౌరవంగా ఉండే" చదువును ఎంచుకుంటున్న విద్యార్థులు.

కల ఉద్యోగాన్ని వదిలి "స్టేటస్" కోసం జీవితాన్ని పణంగా పెడుతున్న యువత.

"ఫెయిల్ అయితే నవ్వుతారు" అని వ్యాపారం చేయడానికి భయపడుతున్న యువకులు.

ప్రేమించిన వ్యక్తిని వదిలి ఇష్టంలేని సంబంధాలను అంగీకరిస్తున్న యువత.

ఇవి ఒక్కో కుటుంబ కథలు కావు. నేటి సమాజం ఎదుర్కొంటున్న మౌన సంక్షోభం.

మన గురించి నిజంగా అంతగా ఎవరు ఆలోచించరు

మనోవిజ్ఞాన శాస్త్రంలో 'స్పాట్‌లైట్ ఎఫెక్ట్' అనే భావన ఉంది. అంటే అందరూ మనల్నే గమనిస్తున్నారని, మన ప్రతి నిర్ణయాన్ని విశ్లేషిస్తున్నారని మనం భావించడం.

కానీ వాస్తవం ఏమిటంటే ప్రతి వ్యక్తి తన జీవిత సమస్యలతోనే బిజీగా ఉంటాడు. మన గురించి మనం అనుకున్నంతగా ఎవరూ ఆలోచించరు. అయినా "ప్రపంచం నన్నే చూస్తోంది" అనే భ్రమలో మనమే మన జీవితానికి సంకెళ్లు వేసుకుంటున్నాం.

సోషల్ మీడియా: పోలికల మాయాజాలం

ఒకప్పుడు మనిషి పొరుగింటి వారితో పోల్చుకునేవాడు. ఇప్పుడు ప్రపంచమంతా మొబైల్‌లోకి వచ్చేసింది.

ఎవరో విదేశాల్లో ఉన్నారు, ఎవరో కొత్త కారు కొన్నారు, ఎవరో విలాసవంతమైన జీవితం గడుపుతున్నారు. వాటిని చూసి మన జీవితాన్ని తక్కువగా అంచనా వేస్తున్నాం.

కానీ గుర్తుంచుకోవాలి. సోషల్ మీడియాలో కనిపించేది జీవితంలోని హైలైట్ మాత్రమే. అక్కడ నవ్వులు కనిపిస్తాయి, కానీ కన్నీళ్లు కనిపించవు. విజయాలు కనిపిస్తాయి, కానీ వాటి వెనుక ఉన్న పోరాటం కనిపించదు.

విమర్శలకు కృంగిపోవద్దు

మీరు మాట్లాడినా విమర్శిస్తారు. మాట్లాడకపోయినా విమర్శిస్తారు. విజయం సాధించినా విమర్శిస్తారు. విఫలమైనా విమర్శిస్తారు.

కాబట్టి విమర్శలు రావడం సమస్య కాదు. వాటినే జీవితానికి ప్రమాణంగా తీసుకోవడమే సమస్య. నిజాయితీతో చేసిన సూచనలను స్వీకరించాలి. అసూయతో చేసిన వ్యాఖ్యలను వదిలేయాలి.

పిల్లలకు నేర్పాల్సింది భయం కాదు... బాధ్యత

"అలా చేయొద్దు... నలుగురు ఏమంటారు?" అని పిల్లలను పెంచితే వాళ్లు భయంతో జీవించడం నేర్చుకుంటారు.

దానికి బదులు "నువ్వు చేస్తున్నది సరైందా? దానివల్ల ఎవరికైనా నష్టం జరుగుతుందా? నీ మనసు దాన్ని అంగీకరిస్తుందా?" అని ప్రశ్నించడం నేర్పాలి. అప్పుడే వాళ్లు బాధ్యతతో నిర్ణయాలు తీసుకునే వ్యక్తులుగా ఎదుగుతారు.

జీవితం నీది

ఈ ప్రపంచం మాట్లాడుతూనే ఉంటుంది. అందరినీ సంతోషపెట్టడం అసాధ్యం. కానీ ఒక వ్యక్తిని మాత్రం మనం ఎప్పటికీ నిరాశపరచకూడదు. అతడే... మన అంతరాత్మ.

ఎదుటివారు ఏమనుకుంటారో మన చేతుల్లో ఉండదు. కానీ మనం ఎలా ఆలోచించాలి, ఎలా నిర్ణయాలు తీసుకోవాలి, ఎలా జీవించాలి అనేది పూర్తిగా మన చేతుల్లోనే ఉంటుంది.

ఇతరుల అభిప్రాయాలు జీవితానికి దిశ చూపవచ్చు. కానీ అవే జీవితాన్ని నడపకూడదు. జీవితాన్ని నలుగురి చప్పట్ల కోసం కాదు... మన అంతరాత్మ అంగీకారం కోసం జీవించాలి.

ఎందుకంటే జీవితం నీది... నిర్ణయం కూడా నీదే కావాలి.లి




**జి. అజయ్ కుమార్**
**సామాజిక విశ్లేషకులు**

# సత్యం నిత్యమనశ్వరం

**(సి.హెచ్.ప్రతాప్)**

"సత్యం నిత్యమనశ్వరం" అంటే సత్యం శాశ్వతమైనది, నాశనరహితమైనది అని అర్థం. నాలుగు పదాలతో కూడిన ఈ సంస్కృత సూక్తి మానవజీవితానికి శాశ్వత దిక్సూచిగా నిలుస్తుంది. సంపదలు క్షీణించవచ్చు, అధికారాలు మారిపోవచ్చు, శరీరం కాలగర్భంలో కలిసిపోవచ్చు, నాగరికతలు రూపాంతరం చెందవచ్చు. కానీ సత్యం మాత్రం కాలానికీ, పరిస్థితులకీ, వ్యక్తులకీ అతీతంగా తన వెలుగును కోల్పోకుండా యుగయుగాల పాటు మానవాళిని నడిపించే విలువగా నిలుస్తుంది. అందుకే భారతీయ ఋషులు సత్యాన్ని ధర్మానికి ప్రాణస్వరూపంగా, సనాతన జీవన విధానానికి మూలాధారంగా అభివర్ణించారు.



ముండకోపనిషత్ ప్రసిద్ధ మహావాక్యం "సత్యమేవ జయతే నానృతం" అని ఘోషిస్తుంది. సత్యమే చివరకు విజయం సాధిస్తుందని, అసత్యం తాత్కాలికంగా పైచేయి సాధించినట్లు కనిపించినా కాలపరీక్షలో నిలవలేదని ఈ వాక్యం బోధిస్తుంది. భారతదేశ జాతీయ చిహ్నంపై ఈ మహావాక్యాన్ని చెక్కడం, సత్యానికి భారతీయ సంస్కృతి కల్పించిన అత్యున్నత గౌరవానికి నిదర్శనం.

తైత్తిరీయ ఉపనిషత్ విద్యార్థికి అందించే జీవనోపదేశంలో "సత్యం వద, ధర్మం చర" అని నిర్దేశిస్తుంది. సత్యాన్ని పలకడం ఒక బాధ్యత అయితే, ధర్మాన్ని ఆచరించడం దానికి పరిపూరక కర్తవ్యం. సత్యం కేవలం మాటల్లోనే కాదు; ఆలోచనలో, ప్రవర్తనలో, నిర్ణయాల్లో, బాధ్యతల నిర్వహణలో ప్రతిఫలించినప్పుడే అది పరిపూర్ణ విలువగా అవతరిస్తుంది.

భగవద్గీతలో శ్రీకృష్ణ పరమాత్మ దైవీ సంపదలను వివరిస్తూ సత్యానికి విశిష్ట స్థానాన్ని కల్పించాడు. పదిహేడవ అధ్యాయంలో "అనుద్వేగకరం వాక్యం సత్యం ప్రియహితం చ యత్" అని పేర్కొంటూ, ఇతరులకు మనోవేదన కలిగించకుండా, ప్రియంగా, హితకరంగా పలికే సత్యమే వాక్తపస్సు అని వివరిస్తాడు. సత్యం కఠోరతకు పర్యాయపదం కాదు; అది కరుణ, సంయమనం, వివేకంతో కూడిన జీవనవైఖరి అని గీత ఉపదేశిస్తుంది.

రామాయణంలో శ్రీరాముడు తండ్రి ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టేందుకు రాజ్యాన్ని విడిచి అరణ్యవాసాన్ని స్వీకరించడం సత్యపాలనకు అపూర్వ ఆదర్శం. మహాభారతంలో ధర్మరాజు యుధిష్ఠిరుడు అనేక క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్నప్పటికీ సత్యనిష్ఠను జీవిత సూత్రంగా నిలబెట్టుకున్నాడు. వ్యక్తి గొప్పతనాన్ని సంపదలు కాదు, సత్యానికి కట్టుబడి నిలిచే ధైర్యమే నిర్ణయిస్తుందని ఈ రెండు ఇతిహాసాలు స్పష్టంగా తెలియజేస్తాయి.

భర్తృహరి నీతిశతకం సజ్జనుని ప్రధాన లక్షణాలలో సత్యవచనాన్ని అత్యున్నత స్థాయిలో ప్రతిష్ఠించింది. నిజాయితీతో కూడిన జీవనం వ్యక్తికి గౌరవాన్ని తెస్తుంది; సత్యవచనం విశ్వాసాన్ని పెంపొందిస్తుంది. విశ్వాసమే కుటుంబానికి బలం, సంస్థలకు స్థిరత్వం, సమాజానికి ఐక్యత, దేశానికి అభ్యుదయానికి పునాది.

నేటి సమాచార విస్ఫోటన యుగంలో అసత్య ప్రచారం క్షణాల్లో విస్తరిస్తున్న వేళ "సత్యం నిత్యమనశ్వరం" అనే సూక్తి మరింత ప్రాసంగికమైంది. వాస్తవాలను నిర్ధారించకుండా ప్రచారం చేయకపోవడం, బాధ్యతతో మాట్లాడడం, నిజాయితీతో వ్యవహరించడం, ప్రజా జీవితంలో పారదర్శకతను పాటించడం ప్రతి పౌరుని ధర్మం. వ్యక్తిగత జీవితంలో సత్యం ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది; సామాజిక జీవితంలో పరస్పర విశ్వాసాన్ని బలపరుస్తుంది; జాతీయ జీవితంలో సుస్థిర అభివృద్ధికి పునాదులు వేస్తుంది.

సత్యం తక్షణ ప్రయోజనాలను హామీ ఇవ్వకపోవచ్చు; అయితే అది శాశ్వతమైన గౌరవాన్ని, ప్రశాంతమైన మనస్సాక్షిని, చిరస్థాయిగా నిలిచే కీర్తిని ప్రసాదిస్తుంది. కాలం మారినా, తరాలు మారినా, పరిస్థితులు పరివర్తన చెందినా సత్యం తన మహిమాన్విత స్థానాన్ని కోల్పోదు. అందువల్ల ప్రతి మనిషి తన ఆలోచనలో, మాటలో, ఆచరణలో సత్యాన్ని ఆవిష్కరించినప్పుడే వ్యక్తిత్వం పరిపూర్ణమవుతుంది. సంపదలు, పదవులు, కీర్తి తాత్కాలికమైనవి; సత్యమే శాశ్వతమైనది. ఇదే "సత్యం నిత్యమనశ్వరం" అనే దివ్య సూక్తి మనకు అందించే నిత్యనూతన జీవన సందేశం.



## భారీ వర్షాల హెచ్చరికలు

### వాతావరణ మార్పులకు సమగ్ర సన్నద్ధతే పరిష్కారం

**సి.హెచ్. ప్రతాప్**

దేశంలోని ఒడిశా, ఛత్తీస్‌గఢ్, కేరళ, ఢిల్లీతో పాటు పలు రాష్ట్రాలకు భారత వాతావరణ శాఖ ఇటీవల భారీ వర్షాల హెచ్చరికలు జారీ చేసింది. జూలై చివరి నాటికి నైరుతి రుతుపవనాలు మరింత బలపడే అవకాశం ఉందని, దీంతో ఇప్పటివరకు ఉన్న వర్షపాతం లోటు కొంత మేర భర్తీ అవుతుందని అంచనా వేస్తోంది. అయితే ఈ వర్షాలు ఒకవైపు వ్యవసాయానికి ఆశాజనకంగా ఉన్నప్పటికీ, మరోవైపు వరదలు, కొండచరియలు విరిగిపడటం, పట్టణాల్లో నీటిమునిగే పరిస్థితులు వంటి ప్రమాదాలకు దారితీయవచ్చు.

భారత ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగానికి నైరుతి రుతుపవనాలు జీవనాడిగా నిలుస్తాయి. దేశ వార్షిక వర్షపాతంలో సుమారు 75 శాతం ఈ కాలంలోనే కురుస్తుంది. వరి, పత్తి, సోయాబీన్, చెరకు వంటి పంటల దిగుబడులు రుతుపవనాలపై ఆధారపడి ఉంటాయి. అందువల్ల సమయానికి కురిసే వర్షాలు రైతులకు ఊరటనిస్తాయి. అయితే తక్కువ సమయంలో అతివృష్టి సంభవిస్తే పంటలు దెబ్బతినడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కూడా ప్రభావితమవుతుంది.

వాతావరణ మార్పుల ప్రభావంతో దేశంలో తీవ్రమైన వర్షపాతం సంఘటనలు పెరుగుతున్నాయని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. నగరాల్లో అనియంత్రిత నిర్మాణాలు, చెరువుల ఆక్రమణ, డ్రైనేజీ వ్యవస్థల లోపం కారణంగా స్వల్పకాల వర్షాలకే రహదారులు జలమయం అవుతున్నాయి. ఇది ప్రజల రాకపోకలకు, విద్యుత్ సరఫరాకు, ఆరోగ్య సేవలకు అంతరాయం కలిగిస్తోంది.

ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాలు ముందస్తు అప్రమత్తతతో వ్యవహరించాలి. ప్రమాద ప్రాంతాల్లో నివసించే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, సహాయక బృందాలను సిద్ధంగా ఉంచడం, జలాశయాల నిర్వహణలో సమన్వయం పాటించడం అత్యవసరం. ప్రజలు కూడా వాతావరణ శాఖ సూచనలను పాటిస్తూ అనవసర ప్రయాణాలను నివారించడం, వరద ప్రాంతాలకు దూరంగా ఉండటం వంటి జాగ్రత్తలు తీసుకోవాలి.

భారీ వర్షాలు ప్రకృతి వరమే అయినప్పటికీ, సరైన ప్రణాళిక లేకపోతే అవే విపత్తులుగా మారతాయి. శాస్త్రీయ ముందస్తు హెచ్చరికలు, సమర్థ విపత్తు నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ, ప్రజల అప్రమత్తత---ఈ నాలుగు అంశాలు కలిసివస్తేనే వర్షాలను వరంగా మలచగలుగుతాం.

# కొండను మింగేస్తున్నారు







## ప్రభుత్వ భూములు ఆక్రమించి నిర్మాణాలు
## హెచ్చరిక బోర్డులు తీసేసి మరీ దందా
## కూటమి పెద్దల పేరుతో వ్యవహారం
## చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు

**మధురవాడ,జయ జయహే**

ప్రభుత్వ భూములకు రెక్కలు వచ్చేస్తు న్నాయి. మధురవాడ పరిసర ప్రాంతాల్లో భూముల విలువ కోట్లలో ఉండటంతో అక్రమార్కుల కన్ను వీటిపై పడింది. విశాఖ రూరల్ మండలం మధుర వాడ, కొమ్మాది, పరదేశిపాలెం రెవెన్యూ గ్రామాలు, పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ భూములను యథే చ్ఛగా ఆక్రమిస్తున్నారు. కబ్జాదారులు అక్రమ నిర్మా ణాలు చేపడుతున్నా రెవెన్యూ అధికారులు, సిబ్బంది మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని పలు

వురు విమర్శిస్తున్నారు. కోట్లు విలువ చేసే భూ ములు ఆక్రమణకు గురవుతున్నా పట్టించుకోకపోవడం అను మానాలకు తావిస్తోంది. కొమ్మాది, మధురవాడ పరదేశవాణిపాలెం ఉన్న ప్రభుత్వ స్థలాలతో పాటు తాజాగా కొద్ది రోజులుగా పరదేశిపాలెం సర్వే నెంబర్ 179, కొండ పోరింబోకు ను ప్లాట్లు గా చేసి అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు . 173 భూములలో దర్జాగా ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు తీసి మరి. నిర్మానాలు కొనసాగిస్తున్నారు. విచిత్రం ఏంటంటే డి. పట్టా భూమికి పట్టాలు మంజూరు చేయడం ఆక్రమణలే ఇందుకు నిదర్శనం.

### హెచ్చరిక బోర్డులు తీసేసి..

ప్రభుత్వ భూముల పరిరక్షణకు రెవెన్యూ అధి కారులు కలెక్టరు పేరుతో ఏర్పాటు చేసిన హెచ్చరిక

బోర్డులు సైతం తీసేసి ఆక్రమణలకు పాల్పడుతు న్నారు. అయినా గానీ, ఆక్రమణదారులపై చర్యలు తీసుకోకుండా రెండోసారి బోర్డులు ఏర్పాటు చేయ డం, ఆ సమాచారం కూడా గోప్యంగా ఉంచడం అను మానాలకు బలం చేకూరుస్తోంది. కోట్ల రూపాయల విలువ చేసే భూముల పరిరక్షణ పనులను కూడా గ్రేడ్-2 వీఆర్వోలకే అప్పగించేసి, చేతులు దులిపేసు కోవడం విమర్శలకు తావిస్తోంది.

### అధికార పార్టీ పెద్దల పేరుతో దందా

పరదేశవాణిపాలెం సర్వే నెంబరు. 179,173 అత్యంత విలువైన భూమి ఉంది. ఇక్కడ ఓ వ్యక్తి తమకు అధికార పార్టీకి చెందిన వాళ్ళం మా ఇష్టం అంటున్నారు. ఇప్పటికే 10వరకు ఇళ్లు, ప్లాట్లు అమ్మకాలు చేసేశాడు. ఖాళీగా ఉన్న భూమిలో కూడా అరటి, ఇతర మొక్కలు వేసి ఆక్రమణ చేస్తూ భూమిని ప్లాట్లుగా విభజించి అమ్మ కాలు చేసేస్తున్నాడనే ఆరోపణలు ఉన్నాయి.

### పరదేశిపాలెంలో..

పరదేశిపాలెం రెవెన్యూ గ్రామం సర్వే నంబరు 103లో గెడ్డ పోరంబోకు భూమిలో కొం దరు వ్యక్తులు కొద్ది రోజులుగా అధికార పార్టీ చోటా నేతల అండతో కబ్జాకు పాల్పడుతు న్నారు. కింది స్థాయి రెవెన్యూ సిబ్బంది ప్రశి నస్తే తాము అధికార పార్టీకి చెందిన వారమం టూ సెలవిస్తున్నట్టు సమాచారం. కొమ్మాది, పరదేశిపాలెం రెవెన్యూ గ్రామాలలో రెండు చోట్ల కలిపికోట్లు విలువ చేసే భూమి అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లిపోతుంటే అధికారులు తాత్సారం చేస్తున్న తీరు అనుమానాలకు తావిస్తోంది. ఉన్నత స్థాయి అధికారులు స్పందించి, కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమి రక్షణకు చర్యలు చేప ట్టాలని స్థానికులు కోరుతున్నారు.

రు.10కోట్లు విలువ చేసే 70 సెంట్ల మేర ప్రభుత్వ భూమిలో ఓ వ్యక్తి రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును తీసేసి మరీ అక్రమ నిర్మా ణాలు చేస్తూ బహిరంగ అమ్మకాలు చేస్తుండడంతో ఓ గ్రేడ్-2 వీఆర్వో, వీఆర్ మాత్రమే రెండోసారి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. హెచ్చరిక బోర్డులు తీసేసి మరీ ఆక్రమణకు పూనుకున్న వ్యక్తిపై చర్యలు చేపట్టకుండా, అదే ప్రాంతంలో రెండోసారి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం వెనుక ఆంతర్యమేమిటో అధికారులే చెప్పాలి.



## ఆసుపత్రిలో త్వరలో పూర్తిస్థాయి
# డాక్టర్లు నియామకం

**డి సి హెచ్ ఎస్ శ్రీనివాస్**

**మాడుగుల జూలై 21 జయ జయహే**

మాడుగుల సామాజిక ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను అక్టోబర్ లో జరిగే రిక్రూట్మెంట్ ద్వారా భర్తీ చేయడం జరుగుతుందని డి సి యూ హెచ్ ఎస్ శ్రీనివాసరావు తెలిపారు. ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కి పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదు చేసిన నేపథ్యంలో డి సి హెచ్ ఎస్ మంగళవారం ఆసుపత్రిని సందర్శించి వైద్యులతోను, ప్రియాతి దారులతోను చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ అత్యవసరంగా వారం రోజుల్లో గైనకాలజిస్ట్ డాక్టర్‌ను నియమిస్తామని, అలాగే అక్టోబర్‌లో జరిగే జనరల్ రిక్రూట్‌మెంట్ ద్వారా పూర్తిస్థాయిలో డాక్టర్ల నియామకం చేపడతామని హామీ ఇచ్చారు. అదేవిధంగా, శాసనసభ్యులు వి పి టి సి చొరవతో మాడుగులకు మంజూరైన అంబులెన్స్‌ను కూడా నెల రోజుల్లో అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. అలాగే ఫిజియోథెరపీ డాక్టర్ నియామకంపై కూడా చర్చించారు. మాడుగుల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా సహకరిస్తున్న జిల్లా కలెక్టర్ కి, డి సి హెచ్ ఎస్ శ్రీనివాసరావు శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి కి కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాని కార్యదర్శి పుప్పాల రమేష్, పట్టణ పార్టీ అధ్యక్షుడు పీ లక్ష్మీనారాయణ, జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి రోబ్బ మహేష్, పల్లెల రాము, నాయుడు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.




## అధికారులు బాధ్యతగా పనిచేయాలి

**చోడవరం జూలై 21 జయ జయహే**

చోడవరం పంచాయతి కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల పురోగతి, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలుపై అధికారులతో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

## అల్లూరి జిల్లా డీఎంహెచ్‌వో డాక్టర్ కృష్ణమూర్తి నాయక్ సస్పెండ్

**పాడేరు: జూలై 22 .జయ జయహే.**



అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డీ.కృష్ణమూర్తి నాయక్‌ను రాష్ట్ర ప్రభుత్వం సస్పెండ్ చేసింది. అనధికార డిప్యూటేషన్లు, ఉద్యోగుల వేధింపులు, పరిపాలనా విధానాల ఉల్లంఘనలు, ఇతర అక్రమాల ఆరోపణల నేపథ్యంలో ఈ చర్యలు తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ (సీసీఏ) నిబంధనల ప్రకారం మంగళవారం జీవో ఆర్.టీ.నెం.669 జారీ చేసింది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు సస్పెన్షన్ కొనసాగుతుందని తెలిపారు.



## అనారోగ్యానికి గురైన పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి
# ఒక వరం

**అనకాపల్లి జయ జయహే**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో పేదల ఆరోగ్య రక్షణకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయము అందుతుంది అనకాపల్లి స్థానిక శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ అనకాపల్లి నియోజకవర్గానికి చెందిన అత్యవసర చికిత్స పొందిన లబ్ధిదారులకు 31,084 రూపాయల చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆ నిరుపేద కుటుంబ సభ్యులకు స్వయంగా ఎమ్మెల్యే రామకృష్ణ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య చికిత్సలు చేయించుకోవాలని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరమే అని ఆర్థిక ఇబ్బందులతో చికిత్సకు నోచుకోలేని కుటుంబాలకు ఈ పథకం గొప్ప భరోసాగా నిలుస్తుందని ఈ గత 25 నెలల కాలంలో అనకాపల్లి నియోజకవర్గం వందలాది మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు లబ్ధిదారులు ముఖ్యమంత్రి కి చంద్రబాబుకి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి స్థానిక శాసనసభ్యులు రామకృష్ణకు, లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## మండలంలో చెరువుల అభివృద్ధి పనులను పరిశీలించిన కొణతాల

**అనకాపల్లి జయ జయహే**

అనకాపల్లి నియోజకవర్గ మండల0లో సుమారు 45 లక్షల వ్యయంతో చేనుల అగ్రహారం సిహెచ్ఎన్ అగ్రహారం కోడూరు రేపాక గ్రామాల్లో చేపట్టిన చెరువుల అభివృద్ధి పనులను స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పరిశీలించడం జరిగింది . ఈ సందర్భంగా చేను అగ్రహారం గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను క్షుణ్ణంగా పరిశీలించి ఆయన సంబంధిత అధికారులకు పనుల పురోగతి నాణ్యత పై వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది . చెరువుల అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా నిర్ణీత గడువులోగా పూర్తిచేసి ప్రజలకు ఉ పయోగ పడేలా చూడాలని అధికారులకు సూచించారు అనంతరం సిహెచ్ఎన్ అగ్రహారం కోడూరు రేపాక గ్రామాల్లో పూర్తయిన చెరువుల అభివృద్ధి పనులను పరిశీలించి చేపట్టిన పనులు నాణ్యత పురోగతిపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఏఈ తో పాటు ఇతర సంబంధిత అధికారులు అనకాపల్లి మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# మీ భూమి మీ హక్కు

**అనకాపల్లి జయ జయహే**

అనకాపల్లి నియోజకవర్గం అనకాపల్లి మండలం లో కొండుపాలెం పంచాయితీ చేనుల అగ్రహారం గ్రామంలో స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ చేతుల మీదుగా రైతులకు పట్ట పాస్ బుక్ లు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది . ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రికార్డుల్లో చోటు చేసుకున్న లోపాలు వివాదాలను పూర్తిగా సరిదిద్ది ప్రతి భూ యజమానికి సరైన హక్కులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా భూ ఫ్రీ సర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని ఆయన పేర్కొన్నారు రీ సర్వే అయిన భూములకు రైతుల పేర్లతో రైతుల ఫోటోలతో కూడిన ప్రభుత్వ రాజముద్ర సరికొత్త క్యూఆర్ కోడ్ తో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను ఇప్పుడు అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు రీ సర్వే ప్రక్రియలో ఏమైనా తప్పులు అభ్యంతరాలు ఉంటే రైతుల నిర్భయంగా సాంభదిత అధికారులకు దరఖాస్తు చేయాలని ప్రతి ఫిర్యాదును పరిశీలించే సమస్యను పరిష్కరిస్తామని వారి హామీ ఇచ్చారు భూ రికార్డులను పారదర్శకంగా శాశ్వతంగా భద్రపరిచేందుకు ఆధునిక సాంకేతితో వినియోగిస్తూ భవిష్యత్తులో మరింత సురక్షమైన పద్ధతిని అమలు చేయునట్లు ఆయన తెలిపారు సర్వేజర్లు ప్రజలకు రైతులకు ఇబ్బందులు కలగకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు రైతుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగన్ కొండ పాలెం ఎంపీటీసీ జనసేన నాయకులు మధుపాడు లక్ష్మణరావు ఎంపీటీసీ మండల నాయకులు చదరం నాగేశ్వరరావు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కర్రి బాబి పి ఎ సి ఎస్ అధ్యక్షులు బంటు రవి ఎమ్మార్వో ఆనందు ఎంపీడీవో ఆశాజ్యోతి తలారి కాశీనాయుడు గంగుపాము జగదీష్ కూటమి ప్రతినిధులు తదితరులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# చలో కలెక్టరేట్ జయప్రదం చేయండి

**అనకాపల్లి జయ జయహే**

స్థానిక కసింకోట పంచాయతీ వర్కర్లు కనీస వేతనాలు కొరకు మరియు ఇతర డిమాండ్ల సాధనకై ఈనెల 30న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకుడు కొండబాబు మాట్లాడుతూ పంచాయతీ వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సేఫ్టీ పరికరాలు పనిముట్లు ఇవ్వాలని అర్హులైన పంచాయతీ వర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ వంటి సౌకర్యం కల్పించాలని ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ప్రతి నెల సకాలంలో రెండవ తేదీన వేతనాలు ఇవ్వాలని కక్ష సాధింపు చర్యలు విడనాడాలని ఉద్యోగ భద్రత కలిగించాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే ఐదు నెలలు జీతాలు బకాయి ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు అడగ్గా గత సంవత్సరం టెండర్ కాలపు వేతనాలు, మార్చి నెల వరకు కొంతమందికి ఒక నెల వేతనం మరి కొంతమందికి రెండు నెలల వేతనాలు మాత్రమే ఇచ్చారని వారు పేర్కొన్నారు అధికారులు ప్రభుత్వం తమ సేవలను గుర్తించి ఆదుకోవాలని పై డిమాండ్లు సాధనకై రాష్ట్ర సంఘం పిలుపుమేరకు పంచాయతీ



వర్కర్లు అందరూ చలో కలెక్టరేట్ నిరసన కార్యక్రమం చేపడుతున్నట్టు వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకుడు శ్రీనివాసరావు యూనియన్ జిల్లా నాయకుడు కొండబాబు, దేవుడు బాబు, సూరిబాబు, సత్తిబాబు, గురయ్యా, అబ్బులు, కొండబాబు, అప్పల నరసింహా0, లక్ష్మి, శివ, అర్జునమ్మ, లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు

# గిరిజన హక్కులను కాపాడండి

## హైడ్రో పవర్ ప్రాజెక్ట్ జీవో 13,2,51లను వెంటనే రద్దు చేయండి

**అరకు: పాడేరు. జూలై 22, జయ జయహే.**

హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్లు 13, 2, 51లను తక్షణమే రద్దు చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉత్తర్వులు జారీ చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ డిమాండ్ చేశారు. ఈ విషయంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి జోక్యం చేసుకుని తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకువేలి మండలం లోతేరు పంచాయతీ కాగువలస గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు పేరుతో రాజ్యాంగంలోని ఐదో షెడ్యూల్ ప్రాంతాలకు కల్పించిన హక్కులు, 1/70 భూసంరక్షణ చట్టం, అటవీ హక్కుల చట్టం, పెసా చట్టాలను ఉల్లంఘిస్తూ ప్రభుత్వం ఏకపక్షంగా జీవోలు జారీ చేసిందని ఆరోపించారు. ఈ నెల 24న రంపచోడవరం పర్యటనకు రానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హైడ్రో పవర్ ప్రాజెక్టుకు సంబంధించిన అక్రమ ఒప్పందాలు, జీవోలు 13, 2, 51ను రద్దు చేస్తూ స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జీవో నంబర్ 13 ప్రకారం ప్రతిపాదించిన గుజ్జలి ప్రాజెక్టు అప్పర్ డ్యామ్ పరిధిలోని లోతేరు, ఇరగాయి, గుమ్మకోట, భీంపోలు, గరుగుబిల్లి పంచాయతీలతో పాటు మన్యం పార్వతీపురం జిల్లా పాచిపేంట మండలంలోని తంగలం, శతాభి, గర్సిగుడ్డి, మూటకుదు, గొత్తూరు పంచాయతీల



పరిధిలో ఇటీవల డ్రోన్లు ఎగురుతున్నాయని తెలిపారు. డ్రోన్లు ఎగరవేస్తే చర్యలు తీసుకుంటామని అధికారులు గతంలో హామీ ఇచ్చినా, ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం పనిచేస్తున్న నాయకులపై అక్రమ కేసులు నమోదు చేయడం సరికాదని, చిత్తశుద్ధి ఉంటే హైడ్రో పవర్ ప్రాజెక్టు ప్రాంతంలో అనుమతి లేకుండా డ్రోన్లు ఎగరవేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెసా నాయకులు కె. స్వామి, బలరాం, రామన్న, బి. నర్సింగరావు, డి. బాబురావు, కె. రమేష్, ఏ. గెన్ను, రాజు, రామచందర్, కె. త్రినాధ్, సుబ్బారావు, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# చీటీల పేరుతో భారీ మోసం.. పోలీసులను ఆశ్రయించిన బాధితులు

**నిడదవోలు జయ జయహే ప్రతినిధి:**

తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణంలో చీటీల పేరుతో భారీ ఆర్థిక మోసం జరిగిన ఘటన కలకలం రేపింది. స్థానికులను నమ్మించి చీటీల నిర్వహణ చేపట్టిన ఓ మహిళ, కోట్లాది రూపాయలు వసూలు చేసిన అనంతరం పరారైనట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. దీంతో మోసపోయిన పలువురు మంగళవారం నిడదవోలు పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. బాధితుల కథనం ప్రకారం, గత కొంతకాలంగా నిడదవోలు పట్టణంలో అనధికారికంగా చీటీల వ్యాపారం నిర్వహిస్తున్న మహిళపై నమ్మకంతో పలువురు నెలవారీ చెల్లింపులు చేశారు. పెద్ద మొత్తంలో డబ్బు వసూలు చేసిన



అనంతరం ఆమె అకస్మాత్తుగా కనిపించకుండా పోవడంతో బాధితులు ఆందోళనకు గురయ్యారు. స్వయంగా ఆమెను వెతికినా ఆచూకీ లభించకపోవడంతో చివరకు పోలీసులను ఆశ్రయించారు. ఈ ఘటనతో బాధిత కుటుంబాలు తీవ్ర మనోవేదనకు గురయ్యాయి. తమ కష్టార్జితాన్ని కుటుంబ అవసరాలు, పిల్లలఎళ్లిళ్లు, వైద్య ఖర్చులు వంటి అవసరాల కోసం దాచుకున్నామని, ఆ డబ్బంతా మోసగాళ్ల చేతిలో పోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు కన్నీటిపర్యంతమయ్యారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి, పరారీలో ఉన్న మహిళను త్వరితగతిన పట్టుకుని తమకు న్యాయం చేయాలని బాధితులు పోలీసులను, ప్రభుత్వాన్ని కోరారు. పోలీసులు ఫిర్యాదును స్వీకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం.



## డాక్యుమెంట్ రైటర్స్‌కు మద్దతు తెలిపిన న్యాయవాదులు

**మాడుగుల జులై 21 జయ జయహే**

దస్తావేజులాకర్ల జీవనోపాధిని దెబ్బతీసే విధంగా ప్రభుత్వ విడుదల చేసిన జీవో నెంబర్ 396 ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ డాక్యుమెంట్ రైటర్స్ చేపట్టిన పెన్డౌన్ కార్యక్రమానికి న్యాయవాదులు మద్దతు తెలిపారు. మాడుగుల మండల బీజేపీ సర్ ఇంచార్జి న్యాయవాది శ్రీనాదు ప్రసాదరావు, చోడవరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం ఎల్ ఆర్ ఓ తదితరులు మంగళవారం దీక్ష శిబిరం వద్దకు వెళ్లి దస్తాడు లేఖర్లకు మద్దతు తెలిపి ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలని కోరారు.



## 30-31న చలో కలెక్టరేట్ పాడేరు జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు పిలుపు

**అనంతగిరి, జూలై 22 జయ జయహే.**

మండలంలోని వేంగడ పంచాయతీ కేంద్రంలో మంగళవారం అంగన్వాడీ ఆశావర్కర్లు మిడేమీల్స్ కాపీ ఉపాధి హామీ కార్మికుల తో సీఐటీయూ మండల కన్వీనర్ కిల్లో మోస్య అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు ముఖ్య అతిథిగా హాజరైన ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనిస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికులతో కలిసి భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ నెల 30 - 31 న జరిగే చలో కలెక్టరేట్ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గోడ పత్రిక ఆవిష్కరణ చేశారు. ఈకార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి. వేంగడ పంచాయతీ మాజీ సర్పంచ్ సీవేరి కొండలరావు అరకు గిరిజన సంఘం నాయకులు కిండంగి రామారావు. అప్పన్న పెసా కార్యదర్శి ఎం. రామన్న.సింహద్రి.బీమ్మ.బుజ్జి. లచ్చన్న. రాము అనిల్ క్రిష్ణ. సువర్ణ. మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## కీలపూడి చోరీ కేసులో నిందితుని అరెస్ట్

**పిచ్చాటూరు, జులై 21,జయ జయహే**

.మండలం లోని కీలపూడి గ్రామానికి చెందిన సుమన్ ఇంట్లో నాలుగు రోజుల క్రితం జరిగిన చోరీ కేసులో కిరణ్ అనే నిందితుడిని మంగళవారం పిచ్చాటూరు పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సై రాఘవేంద్ర నిందితుడిని కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. అతడి వద్ద నుంచి 12 గ్రాముల బంగారం, 250 గ్రాముల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. కేసు దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.



## సత్తాచాటిన సిక్కోలు స్విమ్మర్లు

### సిక్కోలు కీర్తిని పెంచారు.

### జిల్లా గౌరవాధ్యక్షులు కేఎన్ఎస్వీ. హారిక ప్రసాద్

**శ్రీకాకుళం (జయ జయహే)**

రాష్ట్రస్థాయి స్విమ్మింగ్, పోటీల్లో శ్రీకాకుళం జిల్లా స్విమ్మర్లు విజయదుందుబీ మోగించి, సిక్కోలు కీర్తిని పెంచారని, ఏపీ స్విమ్మింగ్ అసోసియేషన్ ఉపాధ్యాక్షులు, జిల్లా గౌరవాధ్యక్షులు కేఎన్ఎస్వీ.హారికప్రసాద్ అన్నారు. మంగళవారం హారిక ప్రసాద్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ విశాఖపట్నం అక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ వేదికగా జరిగిన, 11వ ఏపీ జూనియర్స్, సబ్-జూనియర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్షిప్-2026 పోటీలు జరిగాయని, ఈ పోటీలలో ప్రాతినిధ్యం వహించిన జిల్లా స్విమ్మర్లు పతకాలు సాధించారన్నారు. 6 బంగారు పతకాలతో కలిపి మొత్తం 13 పతకాలు సాధించి సిక్కోలు కీర్తిని ఇనుమడింపజేశారని, ఇందులో ఎం.రోహన్ శ్రీవస్తవ్ 2 బంగారు, 3 రజత పతకాలు సాధించగా, పి.అవినాష్ 4 బంగారు పతకాలు, దీక్షా బెహారా 3 రజత పతకాలు, వి.శృతిక ఒక కాంస్య పతకాన్ని కైవసం చేసుకుందన్నారు. రానున్న రోజులలో మరిన్ని పతకాలు సాధించి మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని ఆకాంక్షించారు. పతకాలు సాధించిన క్రీడాకారులను కార్యదర్శి ఎ.ఝాన్సీ, డాక్టర్. మూల వెంకటరావు, ఎన్ని.సూర్యారావు, అంతర్జాతీయ వెటరన్ స్విమ్మర్ ఎస్. కాంతారావు, డీఎస్ఈవో ఎ.మహేష్ బాబు, డీఎస్ఏ కోచ్ మురళీధర్, లక్ష్మణరావు, క్రీడాకారుల తల్లిదండ్రులు, సిబ్బంది, సంఘ ప్రతినిధులు అభినందించారు.



## బీడీపీతో ఇంటికో వ్యాపార వేత్త తయారు కావాలి

### ఏపియం.మునెయ్య. బుచ్చినాయుడు

**కండ్రిగ, జులై 21,జయ జయహే.**

మండలంలోని వెలుగు కార్యాలయం లో విఓ లీడర్లుకు బిజినెస్ డెవలప్మెంట్ ప్లాన్ మాడ్యూల్ -1 పై రెండు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపియం మునెయ్య మాట్లాడుతూ ఇప్పటికే విజన్ బిల్డింగ్ 1, 2, 3 శిక్షణలు ద్వారా వ్యక్తిగత కల, కుటుంబం కల,గ్రామం కల, వాటిని సాధించడానికి ఏ ఏ అంశాలులో మార్పు తీసుకొని రావాలి వాటి ప్రాధాన్యతపై వివరించారు. వార్షిక కార్యాచరణ ప్రణాళిక 1, 2 లో మార్పు అంశాలు సాధించడానికి ఏ ఏ అంశంలో లోటు ఉంది దానికి కావలసిన పెట్టుబడి నిధి ఎంత అది ఎక్కడనుండి సమకూర్చుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సీసీ లు పయని, వెంకటరత్నం జీవ అకౌంటెంట్ లు హిమగిరిజ, శిరీష మండల సమాఖ్య లీడర్లు, గ్రామ సమాఖ్య లీడర్లు పాల్గొన్నారు.



## ప్రధాని మోదీ రాజీనామా చేయాలి

**శ్రీకాళహస్తి, జులై 21,జయ జయహే.**

నీట్ పరీక్షా లీక్ కారకులపై చర్యలు తీసుకోలేని ప్రధాని మోడీ రాజీనామా చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి రెడ్డిపల్లి సురేష్ డిమాండ్ చేశారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం ప్రధాని మోడీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం విద్యార్థుల జీవితాల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తోందని మండిపడ్డారు. ప్రశ్నిస్తే విద్యార్థులను సైతం దేశద్రోహులుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. నీట్ పరీక్ష లీక్ కు కారణమైన ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద గత 23 రోజులుగా విద్యార్థులు నిరసన చేస్తున్నా ఏమాత్రం చలనం లేని మోడీ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యమాన్ని అణచి వేసేందుకు విద్యార్థులపై పోలీసుల చేత పాశవికంగా దాడి చేయించడం అప్రజాస్వామిక చర్యని ఖండించారు. దీనికి బాధ్యత వహిస్తూ మోడీ, ధర్మేంద్ర రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి రవి కుమార్, ఎస్ఎఫ్ఐ నేతలు మహేష్, యువరాజ్, లోకేష్, సుధీర్, పలువురు సిఐటియు నేతలు పాల్గొన్నారు.

## దేశం కోసం, ధర్మం కోసం పుట్టిన పార్టియే బీజేపీ

### కోలా ఆనంద్

**శ్రీకాళహస్తి, జులై 21,జయ జయహే.**

దేశం కోసం, ధర్మం కోసశీ పుట్టిన పార్టియే బీజేపీ అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ అన్నారు. శ్రీకాళహస్తి మండలం లోని అమ్మపాలెం పంచాయతీ లో బూత్ కమిటీ అధ్యక్షులు నిడిగంటి రామకృష్ణా రెడ్డి ఏర్పాటు చేసిన మన ఊరు - మన బీజేపీ జెండాను గ్రామ పెద్దల సమక్షంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాసంక్షేమ పథకాలు సమాజంలోని చిట్టచివరి వ్యక్తికి చేరడమే నరేంద్ర మోదీ సంకల్పమని అన్నారు. భారత్ ను 2047 నాటికి ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా నిలపడమే మోదీ ధృడ నిశ్చయమని కోలా ఆనంద్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా కిషాన్ మోర్చా అధ్యక్షులు కునాటి నాగరాజు, మండల అధ్యక్షులు బాగిత్తి వెంకటేష్, బూత్ కమిటీ అధ్యక్షులు నిడిగింటి రామకృష్ణా రెడ్డి, తెలుగుదేశం నేతలు కందాటి వీరారాఘవ రెడ్డి, పొలంరెడ్డి బత్తిరెడ్డి, చంద్రారెడ్డి, రామిరెడ్డి, నిరంజన్ రెడ్డి, శివారెడ్డి, సిద్దగుంట సుధాకర్ రెడ్డి, కందాటి రాంబత్తిరెడ్డి, బీజేపీ నేతలు టి. చెంగలరాయ రెడ్డి, సుబ్రహ్మణ్యం రాజు, రాఘవులు నాయుడు, అబ్బాబట్లపల్లి శివా, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం పోరాడుతున్న

# నాయకులపై తప్పుడు కేసులు పెట్టడం అన్యాయం

**దుంబ్రిగూడ: జూలై 22 జయ జయహే.**

ఆదివాసీ గిరిజన సంఘ జిల్లా ఉపాధ్యక్షులు పాంగి. సురేష్ కుమార్, మండల కార్యదర్శి తామర్ల. సూర్యనారాయణ విమర్శించారు. మండలంలోని సాగర పంచాయితీ, అడపవలస గ్రామంలో గిరిజనులతో కలిసి మాట్లాడుతూ- ఆదివాసీ చట్టాలు, హక్కులు కోసం శాంతియుతంగా పోరాడుతున్న ఆదివాసీ నాయకులపై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడం దారుణం అన్నారు. గిరిజన చట్టాలు కాపాడటంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. గ్రామ సభ అధికారాన్ని తుంగలో తొక్కి హైడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతి ఇచ్చి గిరిజన ప్రాంతంలో భూములు కార్పొరేట్ కంపెనీలకు దారదత్తం చేసిందన్నారు. హైడ్రో పవర్ ప్రోజెక్ట్, బాక్సైట్ సర్వేల కోసం డ్రోన్లు వినియోగిస్తున్న వారిపై చర్యలు తీసుకోకుండా, గిరిజన హక్కులు కోసం పోరాడుతున్న నాయకులపై, సోషల్ మీడియా కంటెంట్ క్రియేటర్లపై కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు.




గిరిజన ప్రజలపై కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అక్రమ కట్టడాలు నిర్మాణం చేస్తున్న వారిని ఎల్టీఆర్ కేసులు నమోదు చేసి 1/70చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తామర్ల. నూకరాజు, బురిడీ. నూకరాజు, రాజేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు




## ఏబీవీపీ నూతన కార్యవర్గం ఎన్నిక

**విశాఖపట్నం (జయ జయహే)**

విశాఖ ద్వారకా నగర్ లోని బివికె కళాశాలలో మంగళవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నూతన నగర కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్టు ఏబీవీపీ విశాఖ విభాగ్ కన్వీనర్ నితిన్ తెలియజేశారు. ఏబీవీపీ విశాఖ నగర కార్యదర్శిగా నైదాన ధనుష్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ధనుష్ మాట్లాడుతూ నగరంలోని విద్యార్థి సమస్యలపై పోరాడుతూ విద్యార్థులకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు. ఏబీవీపీ ఆశయ సాధనకై కృషి చేస్తానన్నారు. నగర ఉపాధ్యక్షులుగా మౌనిక, ప్రభాస్, ప్రథమ్, సంయుక్త కార్యదర్శులుగా లక్ష్మిత్, చరణ్, సాత్విక , వివస్వంత్ లతో పాటు 40 మందితో పూర్తి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘటన కార్యదర్శి చందు, జాతీయ కార్యవర్గ సభ్యులు కిరణ్, జిల్లా కన్వీనర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లోరిష్ ఆర్ పెరిష్ పుస్తకాన్ని ఆవిష్కరించిన న్యాయవాది ఐ ఎం అహమ్మద్

**విశాఖపట్నం జయ జయహే**




హైదరాబాద్ లో బంజారా హిల్స్ లో ఆదివారం ప్రముఖ రచయిత మాజీ జాయింట్ డైరెక్టర్ ఇన్ఫర్మేషన్ ఐ టి టెక్నాలజీ, షౌకత్ హుసేన్ మదని రచించిన ఫ్లోరిష్ ఆర్ పెరిష్ అనే పుస్తకాన్ని ప్రముఖ న్యాయవాది ఐ ఎం అహమ్మద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐ ఎం అహమ్మద్ మాట్లాడుతు ఉమ్మడి ఆంధ్రా రాష్ట్రం గా వున్నప్పుడు ఇప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అలాగే అప్పటి తెలంగాణ ముఖ్యమంత్రి కె సి ఆర్ తో కలిసి పని చేసిన షౌకత్ హుసేన్ మదని కి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లో అపారమైన పరిజ్ఞానం ఉందని ముఖ్య మంత్రులతోనూ, సాంకేతిక నిపుణులతో పనిచేసె ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన షౌకత్ హుసేన్ మదని రానున్న 10 సవంత్సరాల్లో భయంకర మైన పరిస్థితులు ఎదుర్కొవలసి వస్తుందని, అందుకు తగిన ప్రణాళిలు వుంటే ఎంతో ఉన్నతిని సాధించ వచ్చునని లేదంటే ఊహించని నష్టం జరిగే విధంగా సాంకేతికత, పరిస్థితులు,ఆర్థిక వ్యవస్త ఉన్నాయని అన్నారు. దానికి సంబందించిన ఐ టి నిపుణులకు, విద్యార్థులకు రాజకీయ నాయకులకు, అధికారులకు, ప్రజలకు ఈ పరిణామాల పై ఈ పుస్తకం రాసారని అందరూ తప్పక ఈ పుస్తకం చదవడం ద్వారా ఎంతో అవగాహన, చైతన్యం పెంచుకొని సిద్ధంగా ఉండి పరిష్కారం పొందవచ్చని, న్యాయవాది, ఐ.ఎం. అహమ్మద్ పేర్కొన్నారు. ఈ పుస్తకం ప్రతీ ఒక్కరు చదవాల్సిన అవసరంఎంతైనా ఉందని, రానున్న పదేళ్లలో ఎలా పరిస్థితులు వుంటాయో ఎలా ఎదుర్కొవాల్సి వస్తుందో అవగాహన కల్పించె ఈ పుస్తకం ఉందని, ఈ పుస్తకం ఆవిష్కరణ సందర్భంగా హాజరైన ఐ ఎం అహమ్మద్ అన్నారు. ఇటువంటి ఉయోగకరమైన అవగాహన పుస్తకం రాసినందుకు రచయిత షౌకత్ హుసేన్ మదనీని అభినందించారు. తదనంతరం ఐ.ఎం. అహమ్మద్ చేతుల మీదుగా ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు.

## బడ్జెట్ లేకుండా మెనూ మార్పులు అవసరమా

### భోజన కార్మికులు సమస్యలు అర్థం చేసుకోండి.. రాష్ట్ర అధ్యక్షురాలు వరలక్ష్మి

**చోడవరం జులై 21 జయ జయహే**



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గొప్పలు చెప్పుకుంటూ నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ డే కార్యక్రమానికి పిల్లల తల్లి, తండ్రి ఇద్దరు హాజరుకావాలని పిలుపునిస్తున్నారని మధ్యాహ్న భోజన పథకం రాష్ట్ర అధ్యక్షురాలు గూనూరు వరలక్ష్మి అన్నారు. దానికి సంబంధించి పప్పు ఆకు కూర, వెజిటబుల్ కర్రీ ఎగ్ కర్రీ మూడు రకాల కూరలతో భోజనాలు పెట్టాలని స్థానిక పాఠశాలల హెచ్ఎంలు మధ్యాహ్న భోజన కార్మికులపై ఒత్తిడి తీసుకొని వస్తున్నారు. కానీ మూడు రకాల కూరలతో భోజనం పెట్టాలంటే దానికి సంబంధించి కూర ఖర్చు ఏంటి, ఎంత ఇస్తున్నారు అనేది ఇంతవరకు ఎవరు మాట్లాడలేదు. డిఈఓ ఆఫీస్ నుండి గాని, డైరెక్టర్ ఆఫీస్ నుండి గాని దీనికోసం ఎంత బడ్జెట్ కేటాయిస్తున్నారు, ఒక పేరెంట్ కి ఎంత ఖర్చు కేటాయిస్తున్నారు అనేది చెప్పకుండా మూడు రకాల కూరలతో వంటలు చేయమని చెప్పి చెబుతూ కొన్ని స్కూల్స్లో వండకపోతే మానేయండి, పేరెంట్స్ తో వండించుకుంటాం అని బెదిరింపులకు దిగుతున్నారని ఆమె అన్నారు. సరిపడా వర్కర్స్ లేరు, ఉన్న వర్కర్స్ నీ రాష్ట్ర ప్రభుత్వం జీవో పేరుతో తొలగించింది, వర్కర్స్ లేకపోవడం పిల్లల పేరెంట్స్ కి, పిల్లలకి వంట చేయమని చెప్పటం, పోయిన ఏడాది జూన్ లో మెగా పేరెంట్స్ డే నిర్వహించి అటహాసంగా భోజనాలు పెట్టించిన రాష్ట్ర ప్రభుత్వం ఈరోజుకి ఆ డబ్బులు ఇవ్వకుండా మళ్ళీ రకరకాల కూరలతో భోజనాలు పెట్టమని చెప్పడం చాలా దుర్మార్గమని ఆమె అన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి మెనూ మార్పులు చేయాలని మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ నుండి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.



## విశ్వాసం అద్భుత కార్యాలను సాధిస్తుంది

### డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తి.తి.దే.

**జూపాడుబంగ్లా (జయ జయహే)**

విశ్వాసం అనేది మనిషి జీవితాన్ని మార్చగల మహాశక్తిఅని, ధర్మంపై విశ్వాసం, దైవంపై అచంచల విశ్వాసం ఉన్న వ్యక్తి ఎంతటి క్లిష్ట పరిస్థితులనైనా అధిగమించగలడని, విశ్వాసం ఉన్న చోట భయం తగ్గి, ధైర్యం పెరుగుతుందని, అసాధ్యమైన కార్యం కూడా సుసాధ్యమవుతుందని, మన ఇతిహాసాలు, పురాణాలు ఇదే చాటుతున్నాయని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో మండలకేంద్రమైన జూపాడుబంగ్లాలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంనందు వారు నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాలకు వారు ప్రారంభోపన్యాసం చేశారు. తదనంతరం జి. వేంకట రమణయ్య శ్రీమద్రామాయణంపై ప్రవచించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ నిర్వాహకులు ఇల్లూరి లక్ష్మీనారాయణ శ్రేష్ఠి, ధర్మ ప్రచార మండలి సభ్యులు అంబటి శివశంకర రెడ్డి,పుల్లయ్య, తిరుపాల్, జె. నాగపుల్లయ్య, రామయ్య, కృష్ణమూర్తి, నాగశేషులు, సిపాయి మల్లిఖార్జున గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పొలం పిలుస్తోంది....

### చిట్టెంపాడు, రామన్నపాలెంలో అవగాహన కార్యక్రమం

**కొయ్యూరు : (జయ జయహే )న్యూస్ జులై 22,**

రైతులకు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు రైతులకు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని చిట్టెంపాడు, రామన్నపాలెం గ్రామాల్లో నిర్వహించారు. పచ్చిరొట్ట పంట వేయడం వల్ల భూసారం పెరుగుతుందని, యూరియా వాడకాన్ని తగ్గించుకోవచ్చని రైతులకు వివరించారు. వరి నర్సరీలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులను అధికారులు వివరించారు. ఈ సంవత్సరం రాగి సాగు పెంపకంపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ప్రతి రైతు తప్పనిసరిగా గ్రామ సహాయ వ్యవసాయ/ఉద్యాన అధికారిలి ద్వారా పంట నమోదు చేసుకోవాలని సూచించారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ లేదా ప్రకృతి వ్యవసాయం అవలంబించాలని పిలుపునిచ్చారు. ఈ సంవత్సరం ఎల్-నినో ప్రభావం వల్ల పంట నష్టం వస్తే పరిహారం పొందేందుకు క్రాప్ ఇన్స్యూరెన్స్ తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు. కూరగాయల సాగు, యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి. శివరామ ప్రసాద్, గ్రామ వ్యవసాయ సహాయ అధికారి శశాంక్ తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.






## కొయ్యూరు-కాకరపాడు

## రహదారిని డబల్ రోడ్డుగా నిర్మించాలి

### ప్రజలు, నాయకుల డిమాండ్..

**కొయ్యురు : (జయ జయహే )న్యూస్ జులై 22,**

అల్లూరి జిల్లా కాకరపాడు నుండి కొయ్యూరు వరకు గతంలో విశాలమైన డబల్ రోడ్డు చేపడతామని అధికారులు చెప్పి, రహదారికి ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించి కొలతలు కూడా తీశారని ప్రజలు గుర్తు చేస్తున్నారు. అయితే ఇప్పుడు ఉన్న రహదారినే కేవలం పునరుద్ధరిస్తే రాబోయే రోజుల్లో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం విద్యార్థులు, రైతులు, రోగులు, ఉద్యోగులు రోజూ వందల సంఖ్యలో ఈ రహదారిపై ప్రయాణిస్తున్నారు. భవిష్యత్తులో ట్రాఫిక్ మరింత పెరిగే అవకాశం ఉంది. కాబట్టి అధికారులు, పాలకులు ఈ విషయాన్ని గ్రహించి కొయ్యూరు-కాకరపాడు రహదారిని డబల్ రోడ్డుగా నిర్మించాలని ప్రజలు, నాయకులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల సీపీఐ పార్టీ కార్యదర్శి ఉల్లి సూరిబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరవాడ దేముడు, సీనియర్ సీపీఐ నాయకులు శివలంక కొండలరావు, మాదల సత్యనారాయణ తదితరులు పాల్గొని ప్రభుత్వానికి వినతి సమర్పించారు.



## దాతలు సాయమందిస్తేనే

# గ్రంథాలయాల అభివృద్ధి

### 100 పుస్తకాలను అందించిన బీఎల్ నారాయణ

### గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు వన్నెంరెడ్డి సతీష్ కుమార్

**విశాఖపట్నం, జూలై 21, జయ జయహే**

గ్రంథాలయాలకు దాతలు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని ఉమ్మడి విశాఖపట్నం జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు వన్నెంరెడ్డి సతీష్ కుమార్ పిలుపునిచ్చారు జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి, పాఠకుల జ్ఞానార్జనకు ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పుస్తకాలను విరాళంగా అందించాలని ఇచ్చిన పిలుపు మేరకు స్పందించిన పౌర గ్రంథాలయ సేవా సమితి అధ్యక్షులు బి.యల్. నారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కేంద్ర గ్రంథాలయానికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చరిత్ర పుస్తకాలు గల ప్రత్యేక బీరువాను బీఎల్ నారాయణ గ్రంథాలయ సంస్థ చైర్మన్ వన్నెంరెడ్డి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవిత చరిత్ర కు చెందిన 100 పుస్తకాలను మరియు వాటి భద్రత కోసం ఒక బీరువాను అందించడం అభినందనీయమన్నారు. బీఎల్ నారాయణ ఉదారతను, సామాజిక బాధ్యతను ప్రత్యేకంగా అభినందించారు. "గ్రంథాలయాలు సమాజ విజ్ఞాన భాండాగారాలు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు, నిరుద్యోగులకు, పరిశోధకులకు మరియు పాఠకులకు ఉపయోగపడే విలువైన పుస్తకాలను దాతలు, విజ్ఞులు, ఉదార మనస్కులు ముందుకు వచ్చి గ్రంథాలయాలకు విరాళంగా (వితరణ) అందించాలన్నారు. మీ వద్ద ఉన్న ఉపయోగకరమైన పుస్తకాలను అందించడం ద్వారా ఎంతో మంది భవిష్యత్తుకు మార్గదర్శకులుగా నిలుస్తారన్నారు. అనంతరం దాత నారాయణ మాట్లాడుతూ మాట్లాడుతూ గ్రంథాలయాలు దేశ అభివృద్ధికి మూలమని అటువంటి వాటికి చేయూత అందించాలని ప్రతి ఒక్కరూ భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి బి.కుమార్ రాజు, మల్లేశ్వరావు, త్రిమూర్తులు,జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది, మరియు పెద్ద సంఖ్యలో పాఠకులు పాల్గొన్నారు.




## ప్రజలకు వెన్నుదన్నుగా జగన్ 2.0 యాప్‌ను ఆవిష్కరించిన బియ్యపు ఆకర్ష్ రెడ్డి

**శ్రీకాళహస్తి, జులై 21,జయ జయహే.**

జగన్ 2.0 యాప్ పోస్టర్లను మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమారుడు బియ్యపు ఆకర్ష్ రెడ్డి ఆవిష్కరించారు. శ్రీకాళహస్తి పట్టణ వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి "పార్టీకి ప్రజలే బలం -- ప్రజలకు వెన్నుదన్నుగా జగన్ 2.0 యాప్" పోస్టర్లను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ కార్యకలాపాలు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు, వైఎస్సార్సీపీపై జరుగుతున్న కుట్రలు, నాయకులు, కార్యకర్తలపై జరుగుతున్న దాడులు, పార్టీ అధికారిక కార్యక్రమాలు, ప్రెస్‌మీట్‌లు, ప్రజా ఉద్యమాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు వేగంగా చేరవేయడంలో జగన్ 2.0 యాప్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి వైఎస్సార్సీపీ కుటుంబ సభ్యుడు తప్పనిసరిగా జగన్ 2.0 యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కొత్తపాటి శ్రీనివాస్ రెడ్డి ,రేణిగుంట టౌన్ ప్రెసిడెంట్ ప్రభాకర్,వయ్యాల మనోహర్ రెడ్డి, కంట ఉదయ్ కుమార్,పఠాన్ ఫరీద్,గోర,శ్రీవారి సురేష్,మున్నా రాయల్, జయ శ్యామ్ రాయల్, కొల్లూరు హరి నాయుడు,మధు రెడ్డి,పసల రమణయ్య, పులి రామచంద్ర, ఫజల్ ,ముని కృష్ణారెడ్డి, కొట్టే శరవణ,జూమ్లేష, సునీత సింగ్, సాగిర బి,మాధవి,శ్రీదేవి, షర్మిల ఠాగూర్,సుధాకర్ రెడ్డి,అస్లాం, పసల కృష్ణయ్య,పసల సుమతమ్మ, సాదిక్, వెంకటరమణ,ఖదీర్ భాష, బాలిశెట్టి శేఖర్, చింతామణి పాండు,గంగిరెడ్డి,నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీ కార్యకర్త చిన్నమ్మను

## పరామర్శించిన టీడీపీ నాయకులు

**తొట్టంబేడు,జులై 21,జయ జయహే.**

మండలంలోని రౌతుసూరమల గ్రామ హరిజనవాడకు చెందిన దగ్గులు చిన్నమ్మ కొద్ది రోజుల క్రితం ట్రాక్టర్లో వెళ్తుండగా అదుపు తప్పి బోల్తా పడడం జరిగింది. ప్రమాదం లో ఈమెకి రెండు కాళ్లు విరిగిపోవడం జరిగింది. తెలుగుదేశం సీనియర్ నాయకులు మాజీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు ఆసుపత్రి కి వెళ్లి పరామర్శించారు. ఆయన తోపాటు తెలుగుదేశం ఎస్సీ నాయకులు కన్నలి రత్నయ్య , నెలబల్లి సునీల్, సాలి రాజా, పాల్గొన్నారు.

# లెవల్ క్రాసింగ్ ... పాసింగ్ ఉద్యోగుల అప్రమత్తత పెంచాలి

**డీఆర్ఎంలను ఆదేశించిన దక్షిణ తీర రైల్వే జీఎం సందీప్ మాథుర్**

**విశాఖపట్నం, జూలై 21, జయ జయహే :**




రైల్వేలో లెవల్ క్రాసింగ్...పాసింగ్ సిబ్బంది అప్రమత్తతను పెంచాలని లెవెల్ క్రాసింగ్ గేట్ల వద్ద భద్రత మరింత పెంచాలని దక్షిణ తీర రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్ అన్నారు. మంగళవారం జోన్‌లోని నాలుగు డివిజన్ల ప్రిన్సిపల్ హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్, డివిజనల్ రైల్వే మేనేజర్స్‌తో సమగ్ర భద్రతా సమీక్షా సమావేశం నిర్వహించారు. రైలు-పాసింగ్ సిబ్బంది అప్రమత్తతను పెంచడం, లెవెల్ క్రాసింగ్ గేట్ల వద్ద భద్రతా చర్యలను మెరుగుపరచడం ద్వారా కార్యాచరణ భద్రతను బలోపేతం చేయడంపై ఈ సమావేశం ప్రధానంగా దృష్టి సారించింది. రైల్వే నెట్‌వర్క్ అంతటా రైళ్ల సురక్షిత రాకపోకలను నిర్ధారించడంలో రైలు-పాసింగ్ సిబ్బంది కీలక పాత్రను జనరల్ మేనేజర్ ప్రముఖంగా ప్రస్తావించారు. రైలు-పాసింగ్ విధులను నిర్వర్తించేటప్పుడు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, మరియు నిర్దేశించిన భద్రతా విధానాలను ఎటువంటి విచలనం లేకుండా ఖచ్చితంగా పాటించాలని ఆయన క్షేత్రస్థాయి అధికారులందరినీ ఆదేశించారు. భద్రత విషయంలో ఎటువంటి రాజీలేని లక్ష్యాన్ని సాధించడానికి నిరంతర అప్రమత్తత, సకాలంలో సమాచార మార్పిడి మరియు క్రమశిక్షణతో కూడిన విధుల నిర్వహణ అవసరమని ఆయన నొక్కి చెప్పారు. లెవెల్ క్రాసింగ్ గేట్ల వద్ద భద్రతా పద్ధతులపై కూడా సమగ్ర సమీక్ష చేపట్టడం జరిగింది. ఎల్‌సి గేట్ల వద్ద నిర్దేశించిన అన్ని నిర్వహణా విధానాలను కచ్చితంగా పాటించేలా చూడాలని, గేట్ కార్యకలాపాలను అత్యంత జాగ్రత్త, బాధ్యతలతో నిర్వహించాలని అధికారులకు సూచించారు. రైలు కార్యకలాపాలు మరియు లెవెల్ క్రాసింగ్ నిర్వహణలో పాలుపంచుకునే సిబ్బందిలో నిరంతర భద్రతా అవగాహన అవసరాన్ని మరింతగా నొక్కి చెప్పారు. క్షేత్రస్థాయి ఉద్యోగులకు క్రమం తప్పకుండా కౌన్సిలింగ్ ఇచ్చి, అవగాహన కల్పించాలని, కాలానుగుణంగా భద్రతా తనిఖీలు నిర్వహించాలని, తనిఖీలు పర్యవేక్షణ ద్వారా ఉత్తమ పద్ధతులను బలోపేతం చేయాలని ఆయన అధికారులకు పిలుపునిచ్చారు. మొత్తం భద్రతా వ్యవస్థను మెరుగుపరచడానికి, సంభావ్య లోపాలను ముందుగానే గుర్తించి, సకాలంలో దిద్దుబాటు చర్యలు చేపట్టాలని ఆయన వివిధ విభాగాల అధికారులను ఆదేశించారు. లెవెల్ క్రాసింగ్ గేట్ల వద్ద అత్యున్నత భద్రతా లెవెల్ క్రాసింగ్ గేట్ల వద్ద అత్యున్నత భద్రతా ప్రమాణాలను పాటించడానికి అన్ని విభాగాలు మరియు శాఖలు తమ నిబద్ధతను పునరుద్ఘాటించడంతో ఈ సమావేశం ముగిసింది.



## ఫిల్మ్ నగర్ భూ కేటాయింపుపై ప్రభుత్వ సానుకూలత: గంటా

**విశాఖపట్నం, జులై 21(:జయ జయహే)**

ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ నిర్మాణం కోసం భూమి కేటాయించడానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. తిమ్మాపురంలోని కల్చరల్ సెంటర్ కార్యవర్గంతో సోమవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014-19 లో తిమ్మాపురంలో ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ కోసం 5 ఎకరాల స్థలాన్ని కేటాయించి, శంకుస్థాపన కూడా చేయడం జరిగిందని గుర్తు చేశారు. అయితే జీఓ లో లీజు గడువు పేర్కొనని కారణంగా సాంకేతిక సమస్య తలెత్తిందన్నారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వాన్ని కార్యవర్గం ఎన్నిసార్లు కోరినా పట్టించుకోలేదని చెప్పారు. ఇటీవల మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారని, గడువు పేర్కొంటూ తొందర్లోనే జీఓ జారీ చేయడానికి హామీ ఇచ్చారన్నారు. భూమి కేటాయింపు కోసం కృషి చేస్తున్న గంటాకు కార్యవర్గం కృతజ్ఞతలు తెలియజేసింది. అధ్యక్షుడు ఆర్.వి. చంద్రమౌళి ప్రసాద్, కోశాధికారి కె.బాలాజీ శివప్రసాద్, సంయుక్త కార్యదర్శి ఎన్.ఆర్.కె. రెడ్డి, జాస్తి శ్రీకాంత్, అశోక్ కుమార్, హరివర్మ, ఎ.ఎల్.ఎన్. రాజు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ఎస్ఐఆర్ 100శాతం పూర్తి

**స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కుంచె జ్ఞానవేణి**

**విశాఖపట్నం, జూలై 21, జయ జయహే :**




విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గంలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2026 స్పెషల్ ఇంటెన్షివ్ రివిజన్ విజయవంతంగా కొనసాగుతున్నట్లు ఓటరు నమోదు అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కుంచె జ్ఞానవేణి తెలిపారు. 2026 జూన్ 15 తేది నుంచి నియోజకవర్గ పరిధిలోని 272 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బూత్ లెవల్ అధికారులు , బూత్ లెవల్ సూపర్వైజర్లు, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులకు జూన్ 9, 10, 11 తేదీల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి 12న గురజాడ కళాక్షేత్రంలో ఉత్తర నియోజకవర్గ పరిధిలోని అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ లెవల్ ఏజెంట్లతో సమావేశం నిర్వహించి ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై అవగాహన కల్పించామన్నారు. ప్రతి వారం ఎన్నికల సంఘం, జిల్లా ఎన్నికల అధికారుల సమక్షంలో రాజకీయ పార్టీలతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ కార్యక్రమ పురోగతిని వివరించడంతో పాటు వారి సూచనలు స్వీకరించి అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమం ఎటువంటి లోటుపాట్లు లేకుండా, పొరపాట్లకు తావులేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉత్తర నియోజకవర్గంలో ఎన్నికల సంఘం పంపిన పాక్షికంగా నింపిన ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీని బూత్ లెవల్ అధికారులు, రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్ల సహకారంతో 272 పోలింగ్ కేంద్రాల పరిధిలోని అన్ని వార్డుల్లో విజయవంతంగా పూర్తి చేశామన్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని అన్ని సచివాలయాల్లో ప్రత్యేక క్యాంపెయిన్ డేలను నిర్వహిచి పలు సచివాలయాలను ఆకస్మికంగా సందర్శించడము కార్యక్రమ నిర్వహణన ఓటర్లకు అందుతున్న సేవలు, ఫారాల స్వీకరణ, డిజిటలైజేషన్ పురోగతి తదితర అంశాలను సమీక్షించడము అధికారులకు అవసరమైన సూచనలు చేయడము ద్వారా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశామన్నారు.

## విజయనగరంలోనూ మౌలిక సదుపాయాలు కల్పనే ధ్యేయం

**గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత**

**విజయనగరం జిల్లాలో అభివృద్ధి కి రూ.28 కోట్లు నిధులు**

**అందుబాటులోకి వీఎంఆర్‌డీఏ జోనల్ కార్యాలయం**

**వీఎంఆర్‌డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్**

**విజయనగరం, జూలై 21, జయ జయహే**



విజయనగరంలో కూడా మౌళిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా వీఎంఆర్‌డీఏ సేవలందిస్తోందని చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ అన్నారు. సోమవారం విజయనగరం జోనల్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఎంఆర్‌డీఏ ఇప్పటివరకు పట్టణాల అభివృద్ధికి కీలక భూమిక పోషించిందని, ఐతే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని నియోజకవర్గాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్ద పీట వేస్తున్నామని పేర్కొన్నారు. ప్రధానంగా వి ఎం ఆర్ డి ఎ పరిధిలోని నాలుగు మునిపాలిటీలను బలోపేతం చేసేలా ఆయా ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు ఇందులో భాగంగానే విజయనగరం జిల్లా లో విజయనగరం, నెల్లిమర్ల మున్సిపాలిటీలకు గత రెండేళ్లలో ఇప్పటి వరకూ సుమారు రూ.28 కోట్లు నిధులు కేటాయించామని పేర్కొన్నారు. సీతం కళాశాల - జే ఎన్ టు యు మాస్టర్ ప్లాన్ రహదారిని సుమారు రూ.7.20 కోట్లతో 1.45 కీ మీ పొడవున 80 అడుగుల వెడల్పు తో విస్తరణ చేపట్టామని పేర్కొన్నారు. విజయనగరం మున్సిపాలిటీ రూపురేఖలు మారేలా నిధులు కేటాయించామని, ఇందులో భాగంగానే విజయనగరం ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు కోరిన మేరకు ఈ రెండేళ్లలో విజయనగరం మున్సిపాలిటీ లో అభివృద్ధి పనుల కోసం సుమారు రూ.16 కోట్లు కేటాయించామని పేర్కొన్నారు. గత ఏడాది విజయనగరంలో గాంధీ, పి ఎస్ అర్ పార్కులను అభివృద్ధి చేసేందుకు సుమారు రూ.1 కోటి రూపాయల వరకు ఖర్చు చేశామని వివరించారు. ఇక ఈ ఆర్థిక సంవత్సరంలో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ, ఇప్పటి వరకు రూ.10 కోట్లను ఇచ్చాం. ఈ నిధులతో రహదారులు, కాలువలు, కల్వర్టు ల నిర్మాణ పను లు శరవేగంగా జరుగుతున్నాయని వివరించారు. అలానే మరో రూ 5 కోట్లు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నాం. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు పూర్తి కాగానే, రూ.5 కోట్లు విడుదల చేస్తామన్నారు. విజయనగరం జిల్లా నెల్లిమర్ల మున్సిపాలిటీ లో అభివృద్ధి పనుల కోసం సుమారు రూ.4 కోట్ల వరకు కేటాయించటం జరిగిందనీ తెలిపారు. వి ఎం ఆర్ డి ఎ పరిధిలో ప్రజలు తమ వినతులు ఇవ్వటానికి విశాఖలోని ప్రధాన కార్యాలయం వరకు రానవసరం లేదని, జిల్లా ప్రజల సౌకర్యార్థం విజయనగరం ఆనంద గజపతి ఆడిటోరియం ఆవరణలో జోనల్ కార్యాలయం అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఇక్కడ ప్రతీ మంగళవారం ప్రజా దర్బార్ జరుగుతుందని, అందువల్ల ప్రజలు ఇక్కడే వి ఎం ఆర్ డి ఎ కి సంబంధించిన వినతులు ఇవ్వవచ్చన్నారు. కార్యాలయం పర్యవేక్షణ కోసం విశ్రాంతి ఆర్ డి ఓ గారు మహేశ్వరరావు గారిని జిల్లా సమన్వయాధికారి గా నియమించామని, ఆయన ఈ కార్యాలయంలో అందుబాటులో ఉంటారని, ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రైల్వే డివిజన్‌లో ఉద్యోగుల విభజనపై ప్రతిష్టంభన

**బదిలీలు,పదోన్నతులు, సీనియార్టీలపై అయోమయం తొలగించాలి**

**రైల్వే బోర్డు తక్షణం జోక్యం చేసుకోవాలి**

**డీఆర్‌యూసీసీ సభ్యులు చలసాని గాంధీ..**

**విశాఖపట్నం, జూలై 21, జయ జయహే :**



విశాఖపట్నం రైల్వే డివిజన్‌లో విధులు నిర్వహిస్తున్న వేలాది మంది ఉద్యోగులు ఎదుర్కొంటున్న సర్వీస్, సీనియారిటీ, పదోన్నతి, బదిలీ సంబంధిత సమస్యలను రైల్వే బోర్డు అత్యవసరంగా పరిష్కరించాలని విశాఖపట్నం డివిజనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ సభ్యులు, రైల్వే కార్మిక సంఘం మాజీ సీనియర్ నాయకులు చలసాని గాంధీ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం -2014 ప్రకారం ఏర్పాటు చేసిన సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఈ ఏడాది జూన్ 1 నుంచి అమల్లోకి వచ్చిందని, .అయితే ఈ పునర్విభజన కారణంగా వాల్తేరు డివిజన్‌లో పనిచేస్తున్న సుమారు 18 వేల మంది ఉద్యోగులు రెండు భాగాలుగా విడిపోయారని తెలిపారు. వీరిలో దాదాపు 10 వేల మంది విశాఖపట్నం డివిజన్‌లో, మిగిలిన 8 వేల మంది రాయగడ డివిజన్‌లో కొనసాగుతున్నారని వెల్లడించారు. రాయగడ డివిజన్‌లో పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగుల కుటుంబాలు, పిల్లల విద్య, వైద్య అవసరాలు ఇప్పటికీ విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం ప్రాంతాలపైనే ఆధారపడి ఉన్నాయని తెలిపారు. సీనియర్లకు అవకాశమిస్తూ తాము కూడా భవిష్యత్తులో తిరిగి స్వస్థలానికి చేరుకుంటామనే ఆశతో వారు అక్కడ విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. అయితే ప్రస్తుతం సౌత్ కోస్ట్ రైల్వే, ఈస్ట్ కోస్ట్ రైల్వే అధికారుల మధ్య సరైన సమన్వయం లేకపోవడంతో సీనియారిటీ, పదోన్నతులు, బదిలీల అంశాలు తీవ్ర గందరగోళానికి గురయ్యాయని, దీని వల్ల ఉద్యోగులు తీవ్ర ఆందోళనకు లోనవుతున్నారని చలసాని గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం రైల్వే బోర్డు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. డివిజన్లు విడిపోయిన సందర్భంలో రాజ్యాంగబద్ధంగా ఉద్యోగుల నుంచి ఆప్షన్ ఫారాలు స్వీకరించి వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. అలాగే రైల్వే బోర్డు ఛైర్మన్ సతీష్ కుమార్, హెచఆర్ డైరెక్టర్ జనరల్ అరుణా నాయర్ చొరవ తీసుకుని సౌత్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్, ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ రామేశ్వర్ ఫంక్వాల్ , గుర్తింపు పొందిన రైల్వే కార్మిక సంఘాలైన ప్రతినిధులతో అత్యవసర ఉమ్మడి సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యోగుల బదిలీలు, పదోన్నతులు, సీనియారిటీ అంశాలపై స్పష్టత ఇచ్చే విధంగా జాయింట్ ప్రొసీజర్ ఆర్డర్ లేదా పరస్పర అవగాహన ఒప్పందం వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా విశాఖపట్నం, రాయగడ డివిజన్లలో ఉద్యోగుల సమస్యలను స్వీకరించి పరిష్కరించేందుకు ప్రత్యేక హెల్ప్ డెస్క్ సెల్ ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యోగులు, వారి కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రైల్వే బోర్డు వెంటనే స్పందించి సమస్యలకు పరిష్కారం చూపాలని, లేకపోతే 18 వేల మంది ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ప్రజాస్వామ్యబద్ధంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టే పరిస్థితి ఏర్పడుతుందని చలసాని గాంధీ హెచ్చరించారు



## గిరి ప్రదక్షిణ ఏర్పాట్లపై యంత్రాంగం గురి

**విశాఖపట్నం, జూలై 21, జయ జయహే :**

ఈ నెల 28, 29వ తేదీల్లో జరగనున్న సింహాచలం గిరి ప్రదక్షిణ ఏర్పాట్లను జిల్లా ఉన్నతాధికారులు పరిశీలించారు. మంగళవారం లుంబినీ పార్కు వద్ద పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, జీవీఎంసీ కమిషనర్, దేవస్థానం ఈవో, ఇతర అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ పరిశీలించారు. గిరి ప్రదక్షిణ జరిగే రూట్ మొత్తం బస్సులో ప్రయాణిస్తూ అధికారులతో కలిసి ఏర్పాట్లను, అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. లుంబినీ పార్కు, ఎంవీపీ సర్కిల్, ఇసుకతోట జంక్షన్, డబుల్ రోడ్ జంక్షన్ దగ్గర యూ టర్న్ తీసుకొని, సీతమ్మధార, మురళీ నగర్, మారియెట్ హోటల్ వద్ద జాతీయ రహదారికి చేరుకొని, ఎన్.ఎస్.టి. ఎల్., కుమారి కళ్యాణ మండపం నుంచి తొలి పావంచకు చేరుకున్న అధికారులు రోడ్ మధ్యలో మరమ్మతులు, అభివృద్ధి పనులు, విద్యుత్ దీపాలు, సీసీ కెమెరాల ఏర్పాటు, వెయిటింగ్ హాళ్లు గుర్తింపు, ఇతర ఏర్పాట్లను పరిశీలిస్తూ అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. క్షేత్రస్థాయి పర్యటనలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, దేవస్థానం ఈవో వెంకటరావు, లతో పాటు వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విజయనగరంలో వీఎంఆర్‌డీఏ ప్రజా దర్బార్

**ఆరు అర్జీలు స్వీకరించిన చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్**

**విజయనగరం, జూలై 21, జయ జయహే :**






విజయనగరం వీఎంఆర్‌డీఏ జోనల్ కార్యాలయంలో మంగళవారం చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ నిర్వహించిన ప్రజా దర్బార్‌కి విశేష స్పందన లభించింది. పెద్ద ఎత్తున తరలివచ్చిన అర్జీదారుల వద్దకు చైర్మన్ వచ్చి వినతులు తీసుకున్నారు. అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఆయా వినతులను పరిశీలించి తర్వాత సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకోవాలని, అవసరాన్ని బట్టి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలని ఆదేశించారు. అర్జీలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. వి ఎం ఆర్ డి ఎ పరిధిలోని ప్రజలు తమ సమస్యలను విన్నవించటానికి విశాఖ వరకు రానవసరం లేదని, విజయనగరంలో జోనల్ కార్యాలయం ఏర్పాటు చేయటం జరిగిందని, ఇక్కడ ప్రతీ మంగళవారం ప్రజా దర్బార్ జరుగుతుందని, విజయనగరం జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంగళవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కి మొత్తం ఆరు వినతులు వచ్చాయి. వీటిలో ప్లానింగ్ విభాగానికి 2, ఇంజనీరింగ్ విభాగానికి 3, పరిపాలన విభాగానికి 1 చొప్పున అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు, వి ఎం ఆర్ డి ఎ జిల్లా సమన్వయాధికారి మహేశ్వరరావు, ఇతర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1,
BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com